
నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం 18 మార్చి 2023


## ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టును ఖండించండి



నవతెలంగాణ-సంగారెడ్డి

నిరుద్యోగ యువతకు మద్దతుగా దీక్ష చేస్తున్న ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని, అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరన్న సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో జరిగిన అవకతవకలను నిరసిస్తూ నిరుద్యోగులకు మద్దతుగా ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేస్తూ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నీళ్ళ, నిధులు నియామకాలు అనే ముఖ్యమైన అంశాలతో ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువకుల జీవితాలతో ఆటలాడుతుందని అన్నారు. పేపర్ లీకేజిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో తలారి నారాయణ అనారోగ్యంతో చనిపోవడంతో గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి తెలియపరచడంతో ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తనవంతు సహాయంగా రూ.పది వేలు గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ వెంకటేష్ గౌడ్, కుమ్మరి వెంకటేష్,తుడుం కాంతారావు, జంగిటి మల్లేష్, పుట్ట నాగులు,నక్క నర్సింగ్ గౌడ్, క్యాతం బాల్ రెడ్డి, తలారి రాములు, భార్గవ్ చారి, రాహుల మహేష్, రాజిరెడ్డి, బేగంపేట్ మహేష్,తలారి రాజు, దాచారం సహదేవ్ ,తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ బియ్యం దందా



- రేషన్ బియ్యం రీసైక్లింగ్.. అవే బియ్యం సీఎంఆర్‌కు
- పలుమార్లు విజిలెన్స్ దాడులు, కేసులు
- రైస్ మిల్లర్స్ మధ్య వార్ • చంపుతామంటూ బెదిరింపులు
- అధ్యక్షులు చంద్రకాంత్.. ఉపాధ్యక్షులు శ్రీధర్‌గుప్త

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ఓ దందాగా మారింది. లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణలో అవినీతి రాజ్యమేలుతోంది. రైస్ మిల్లర్లు, అధికారులు కుమ్మకై కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నట్లు విమర్శలున్నాయి. పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని అక్రమ పద్ధతిలో సేకరించి రీసైక్లింగ్ చేస్తున్నారు. ఆ బియ్యాన్నే సీఎంఆర్ కింద ఇస్తూ కొందరు మిల్లర్లు అవినీతికి పాల్పడుతుంటే అధికార యంత్రాంగం కొమ్ము కాస్తున్న పరిస్థితి ఉంది. సీఎంఆర్ పేరిట రేషన్ బియ్యం దందా చేస్తున్న మిల్లర్లపై పలు మార్లు దాడులు జరిపినా కేసులు పెట్టినా తగ్గేదేలే అన్నట్లు దందాను కొనసాగిస్తున్నారు. కొందరు మిల్లర్ల రేషన్ బియ్యం దందా లోగుట్టును విప్పడం రచ్చగా మారింది. తమ దందాకు అడ్డొస్తే అడ్డంగా నరికేస్త అంటూ బెదిరింపులకు పాల్పడడం, పోలీస్ స్టేషన్‌లో కేసులు పెట్టడం వరకూ వెళ్లింది. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఐకేపీ, పీఏసీఎస్, మార్కెటింగ్ శాఖల ద్వారా కొనుగోలు చేస్తుంది. అట్టి ధాన్యాన్ని జిల్లాలోని రైస్ మిల్లులకు అలాట్ చేస్తారు. క్వింటాల్ ధాన్యం ఇస్తే 68 కిలోల బియ్యం కస్టం మిల్లింగ్ రైస్(సీఎంఆర్) కింద తిరిగి ఇవ్వాలి. ధాన్యం మర ఆడించినందుకు మిల్లర్లకు ప్రభుత్వం ఛార్జీలు చెల్లిస్తుంది. మెదక్ జిల్లాలో 156 రైస్ మిల్లులున్నాయి. ఖరీఫ్, రబీ సీజన్‌కు కలిపి ఒక్కో మిల్లుకు ధాన్యాన్ని అలాట్ చేస్తారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్‌తో సంప్రదించి మిల్లు సామార్థ్యంను బట్టి అలాట్ చేస్తారు. వ్యవహారాన్ని కొందరు మిల్లర్లు దందాగా మార్చుకున్నారు. తీసుకున్న ధాన్యాన్ని కాకుండా రేషన్ బియ్యాన్ని ఇచ్చి కోట్లు గడిస్తున్న వ్యవహారం మెదక్ జిల్లాలో సాగుతోంది.

### గోదాము పంచాయతీ

రైస్ మిల్లర్ల మధ్య గోదాము పంచాయతీ ముదిరి పాకాన పడింది. మెదక్ జిల్లాలో 156 రైస్ మిల్లులున్నాయి. వీటికి ప్రతి ఏటా సీఎంఆర్ అలాట్ చేస్తారు. రైతుల నుంచి ఖరీఫ్, యాసంగి రెండు సీజన్లలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ మిల్లుకు ఎంత ధాన్యం కేటాయించాలనే విషయంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్‌తో సంప్రదించి అలాట్‌మెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మెదక్ జిల్లాలో గత కొంత కాలంగా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఉన్న చంద్రపాల్‌తో సంప్రదించి జిల్లా అధికారులు ధాన్యం కేటాయింపులు చేస్తున్నారు. నర్సాపూర్ కేంద్రంగా రైస్ మిల్లులు నడుపుతున్న శ్రీధర్‌గుప్తకు ఉన్న రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు విషయంలో జిల్లా అధ్యక్షుడితో ఏలాంటి సంప్రదింపులు చేయకుండానే ధాన్యం అలాట్ జరిగింది. ధాన్యం అలాట్ చేసినట్లు ముందే అగ్రిమెంట్ రాసుకుని దానిపై జిల్లా, స్థానిక రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుల సంతకాలు తీసుకుంటారు. అధ్యక్షుల సంతకాలు లేకుండానే శ్రీధర్‌గుప్తకు చెందిన మిల్లులకు ధాన్యం ఇవ్వడం వివాదంగా మారింది. లీజు పద్ధతిలో నడుపుతున్న మూడు రైస్ మిల్లులకు ఏడాది కాలంలో 25 వేల టన్నుల ధాన్యాన్ని శ్రీధర్‌గుప్త తీసుకున్నట్లు తెలుస్తుంది. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు ఎఎంసీ, స్టేట్‌వేర్ కార్పొరేషన్‌కు చెందిన వాటిని సివిల్ సప్లయి అధికారులు అద్దెకు తీసుకుంటారు. శ్రీధర్ గుప్త మాత్రం సిద్దిపేట జిల్లాలో ఒక గోదామును అద్దెకు తీసుకుని అందులో ధాన్యం ఉంచి అట్టి ధాన్యాన్ని మర ఆడించి బియ్యాన్ని నిల్వ చేశారు. ఆ గోదాముతో పాటు బియ్యాన్ని కూడా సివిల్‌సప్లయి వాళ్లు తీసుకోవాలని వత్తిడి చేశారు. గోదాము నాణ్యతా ప్రమాణాలు, సేఫ్టీ మెదర్‌మెంట్స్, అందులో ఉన్న బియ్యం తూకం, క్యాలిటీ, గోనె సంచుల నాణ్యత ఇవేవీ పట్టించుకోకుండా టోక్ పద్ధతిలో తీసుకోవాలిని శ్రీధర్ గుప్త అధికారులపై వత్తిడి చేశారు. ఇదే విషయంలో జిల్లా అధ్యక్షలుగా ఉన్న చంద్రపాల్ సిఫార్సు చేయకుండా అభ్యంతరం తెలిపారు. గోదాము, బియ్యం, గోనె సంచుల నాణ్యత, తూకం ఇవేవీ సరిచూడ కుండా ముందస్తు ధాన్యం అలాట్‌మెంట్ అగ్రిమెంట్లు లేకుండా ఎలా తీసుకుంటారని అధికారుల్ని ప్రశ్నించారు. ఈ విషయంలో అధికారుల వాదన మరోలా ఉంది. శ్రీధర్‌గుప్త మిల్లులకు ధాన్యాన్ని అలాట్ చేయలేదని, ఆయనే నేరుగా రైతుల నుంచి ధాన్యాన్ని దించుకున్నాడని చెబుతున్నారు. శ్రీధర్‌గుప్త మాత్రం రైతుల నుంచి తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని దించుకుని మంచి బియ్యంగా మర ఆడించానని చెబుతున్నారు.

### మిల్లర్ల మధ్య వార్

సీఎంఆర్ విషయంలో రైస్ మిల్లర్ల మధ్య వార్ తలెత్తింది. ధాన్యం అలాట్ చేసే విషయంలో రైస్ మిల్లర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఉన్న చంద్రపాల్ నర్సాపూర్‌కు చెందిన రైస్ మిల్లర్ శ్రీధర్‌గుప్త మధ్య వివాదం తీవ్రరూపం దాల్చింది. తనకు ధాన్యం అలాట్ చేయడం, బియ్యం తీసుకునే విషయంలో జిల్లా అధ్యక్షులు చంద్రపాల్ అడ్డుపడుతున్నాడని శ్రీధర్ గుప్త ఆరోపిస్తున్నారు. అభిప్రాయ బేధాలు పెరిగి చంద్రపాల్‌ను చంపిస్తానంటూ వ్యాఖ్యానించడం, వాట్సప్‌లో చాటింగ్ చేయడం వరకూ వెళ్లింది. ఆ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న చంద్రపాల్ పోలీసులకు పిర్యాదు చేశారు. మీడియా ముందుకొచ్చి ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. అసోషియేషన్‌లో డబ్బులు తిన్నాడని, ధాన్యం అలాట్ చేసేందుకు మిల్లర్ల నుంచి డబ్బులు తీసుకుంటున్నాడంటూ చంద్రపాల్‌పై శ్రీధర్‌గుప్త ఆరోపించారు. తప్పుడు పద్ధతుల్లో ధాన్యం, బియ్యం సేకరణ జరుగుతుందని, శ్రీధర్‌గుప్త అవినీతి, అరాచకాలకు పాల్పడుతున్నాడంటూ చంద్రపాల్ ఆరోపిస్తున్నారు.

### రీసైక్లింగ్ దందా

కస్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) బియ్యం ఇచ్చే విషయంలో రైస్ మిల్లర్లు దగా చేస్తున్నారనే విమర్శ ఉంది. పేదలకిచ్చే రేషన్ బియ్యాన్ని దళారుల ద్వారా సేకరిస్తున్న కొందరు మిల్లర్లు ఆ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తున్నారు. పాత బియ్యాన్ని తాజాపర్చి అవే సీఎంఆర్ కింద ఇస్తున్నారు. మెదక్ జిల్లాలో రేషన్ షాపులో కార్డుదారులు తీసుకోకపోయినా తీసుకున్నట్లుగా వేలిముద్రలు తీసుకుంటున్నారు. కుటుంబాల సంఖ్యలో 90 శాతం మేరకు రేషన్‌కార్డులున్నాయి. ఆర్థిక వనరులు, భూములున్న వాళ్ల కూడా రేషన్‌కార్డులు పొందారు. వాళ్లంతా దొడ్డు బియ్యం తినకుండా అమ్ముకుంటున్నారు. అలాంటి బియ్యాన్ని దొడ్డిదారిన సేకరిస్తూ రీకిసైక్లింగ్ చేస్తున్నారు. సీఎంఆర్ పద్ధతిలో ధాన్యం తీసుకుని బియ్యంగా మార్చి ఇచ్చినందుకు ప్రభుత్వం ఇచ్చే చార్జీల వల్ల మిల్లర్లకు పెద్దగా లాభాలుండవు. కరెంట్ బిల్లులు, వర్కర్ల వేతనాలు, ధాన్యాన్ని ఆరుబయట నిల్వ చేయడం వల్ల దెబ్బతినడం వంటి కారణాలతో అధిక లాభాలుండవని పలువురు మిల్లర్లు చెబుతున్నారు. అంటే రేషన్ బియ్యాన్ని చౌకగా కొని సీఎంఆర్ కింద ఇచ్చి కోట్ల రూపాయల దందాకు పాల్పడుతున్నారు. ఈ వ్యవహారంలో అధికారులు చోద్యం చూస్తు సీజన్ వారిగా ముడుపులు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది.

### బీఆర్ఎస్‌లో బియ్యం రచ్చ

బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు రైస్ మిల్ వ్యాపారుల మధ్య బియ్యం పంచాయతీ తీవ్రమవుతోంది. చంద్రపాల్ మెదక్ మున్సిపల్ చైర్మెన్‌గా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ మెదక్ జిల్లా అధ్యక్షులుగా ఉన్నారు. ఆయన మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి ముఖ్య అనుచరుడుగా కొనసాగుతున్నారు. శ్రీధర్‌గుప్త రైస్ మిల్ వ్యాపారుడిగానే కాకుండా నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అనుచరుడుగా ఉన్నారు. వీరిద్దరూ రైస్ మిల్ వ్యాపారంలో పట్టున్న వా ళ్లే కాకుండా ఎమ్మెల్యేలకు కీలక అనుచరులుగా ఉన్నారు. సీఎంఆర్, ఇతర వ్యవహారాల్ని అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, జిల్లా మంత్రి హరీశ్‌రావుతో సంప్రదింపులు చేసుకుంటున్నారు. వ్యాపారంలో వచ్చిన తేడాతో రోడ్డున పడేసరికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారింది.

## గురుకుల ప్రవేశానికి దరఖాస్తులు పొడిగింపు



నవతెలంగాణ రాయి కోడ్

ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని రాయికోడ్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాన్వి చంద్ తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఆసక్తిగల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. దరఖాస్తు చేయుటకు విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం నాలుగో తరగతి చదువుతున్న వారు అర్హులు అన్నారు. విద్యార్థులు బోనాఫైడ్ సర్టిఫికెట్ తో మీసేవ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో ఉన్నతమైన విద్యాబోధన చేయడం జరుగుతుందని ఆమె అన్నారు.

## ఘనంగా వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్ఠ



నవతెలంగాణ - పటాన్ చెరు

పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన వేణుగోపాలస్వామి దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, గ్రామ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించినట్లు తెలిపారు. ఆలయానికి సంబంధించిన ఎకరా భూమిలో గ్రామ ప్రజల సమక్షంలో త్వరలోనే ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. వేణుగోపాల స్వామి కరుణాకటాక్షాలతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, నాయకులు వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, నగేష్, ఎంపీటీసీ మంజుల శ్రీశైలం, మాధవి నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ- కల్హేర్

కల్హేర్ మండలంలోని మీర్‌ఖాన్‌పెట్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెడ్మాస్టర్ నరేష్. బిఆర్ఎస్ మండలం పార్టీ ఉపాధ్యక్షుడు ఎన్. యాకోబ్ ఉపాధ్యాయులు రాజు. గ్రామ సర్పంచ్ నీరుడి భాగ్యలక్ష్మి. ఉప సర్పంచ్ శివరాంపల్లి లక్ష్మి. స్కూల్ చైర్మన్ కోరు శ్రీనివాస్. వైస్ చైర్మన్ కారంగుల కమల. స్కూల్ అటెండర్ శివరాంపల్లి భూమయ్య. వంట మనిషి కోరుడు లచ్చమ్మ సాయిలు. విద్యార్థులు. తదితరులు .పాల్గొన్నారు.

## ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- ఉద్యోగ భద్రత కల్పించాలి
- వేతనాలు పెంచకుంటే సమావేశాల బహిష్కరణ
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు
- నిరవాధిక సమ్మె తప్పదని ప్రభుత్వానికి హెచ్చరిక



నవ తెలంగాణ-సంగారెడ్డి

'ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. వేతనాలు పెంచకుంటే సమావేశాలు బహిష్కరిస్తాం' అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు హెచ్చరించారు. శుక్రవారం రెండోరోజు వీఏఓలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన జి.సాయిలు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా 17,900 మంది వీవోఏలు రెండు రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి సమావేశాలకు ప్రజల సమీకరణను బహిష్కరిస్తామని హెచ్చరించారు. వీవోఏలు 20 సంవత్సరాలుగా ప్రజలకు, ప్రభుత్వానికి సేవ చేస్తున్నా కనీస వేతనం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. వీవోఏలకు కనీస వేతనం రూ.3,900 మాత్రమే ఇస్తూన్నారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు కనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఆన్లైన్ పనులు రద్దు చేయాలన్నారు. ఐడీ కార్డులు ఇవ్వాలన్నారు. యూనిఫాం ఇవ్వాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. మహిళా సంఘాలకు బ్యాంక్ వీఎల్ఆర్, శ్రీనిధి, వీఎల్ఆర్ డబ్బులు ఇవ్వాలన్నారు. అభయ హస్తం డబ్బులు అందరికీ తిరిగి ఇవ్వాలన్నారు. గ్రామ సంఘాలకు పక్కా భవనం నిర్మించాలని కోరారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుంటే రాబోయే కాలంలో ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ సమ్మెకు మద్దతు తెలిపారు. వీవోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వీవోఏల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.నగేష్, ముస్తఫా, నాయకులు అనిత, మల్లయ్య మంజుల, భాగ్యలక్ష్మి, నరేందర్, మాధవి, శ్రీరామ్, వీరేశం, ప్రవీణ్, శ్రీలక్ష్మి, యమునా, కాంతమ్మ, సుధాకర్ పాల్గొన్నారు.

## బీజేపీ విధానాలు దేశానికి తీవ్ర నష్టం

- జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి • సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు




నవ తెలంగాణ మెదక్ టౌన్

బీజేపీ విధానాలు దేశాన్ని ప్రమాదంలోకి నెట్టి వేస్తున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. శుక్రవారం మెదక్‌లోని ప్రజా సంఘాల కార్యాలయం కెవల్ కిషన్ భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ బీజేపీపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను దారిద్ర్యంలోకి నెటుతూ అధానీ, అంబానీల ఆస్తులు పెంచుతున్నారన్నారు. దేశ సంపద పూర్తిగా దోచుకొని విదేశాలలో దాచుకున్నవారి కోసం పని చేస్తున్నారు తప్ప ప్రజల కష్టాలు తీర్చడానికి అధికారంలోకి మోడీ రాలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు పూర్తిగా ప్రవేటు వ్యక్తులకు అప్పగిస్తూ దేశానికి తీవ్ర నష్టం చేస్తున్నారని మండిపడ్డారు. దేశ వ్యాప్తంగా ప్రజలు ధరల పెరుగుదలతో దుఃఖిస్తూ జీవనం సాగిస్తుంటే డిజిటల్ ఇండియా ఎలా సాధ్యపడుతుందని ప్రశ్నించారు. పెద్ద నోట్ల రద్దు వలన దేశ సంపద పెరుగుతుందని, సామాన్య కుటుంబాలకు రూ.15 లక్షలు ఇస్తానని చెప్పిన మోడీ నేటికి ఒక పైసా కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. పెద్ద నోట్ల రద్దు అనేది మోడీ పెద్ద కుంభకోణంగా కనిపిస్తుందన్నారు. మతం పేరుతో ప్రభుత్వం ఏర్పాటు చేసి దేశాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 3 బస్సు యాత్రల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. 3వ యాత్ర నిజామాబాద్ జిల్లాలో 24న ప్రారంభమై 25 ఉదయం నుంచి సాయంత్రం వరకు మెదక్ జిల్లాలో తిరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మెదక్ కేంద్రంగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్రకు లౌకిక, ప్రజాస్వామిక శక్తులు, అభ్యుదయవాదులు, మేధావులు, కవులు, రచయితలు, ప్రజా సంఘాలు, వేలాది మంది ప్రజలు జనచైతన్య యాత్రలో (బస్సు యాత్ర) భాగస్వాములై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నర్సమ్మ, మల్లేశం, బస్వరాజు, కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు, సంతోష్, గీత, బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన పాముల విక్రయానికి ప్రయత్నం





- పక్కా సమాచారంతో నిందితుల అరెస్టు
- రెండు తలల పాములు, నగదు, సెల్ఫోన్లు స్వాధీనం
- పోలీసుల అదుపులో 9 మంది నిందితులు

నవతెలంగాణ రామచంద్రాపురం

అంతరించిపోతున్న అరుదైన రెండు తలల పాములను విక్రయిస్తున్న వ్యక్తులను రామచంద్రాపురం పట్టణంలోని జ్యోతి నగర్ కాలనీలో పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోలీసులు ఏసిపి నరసింహారావు, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీధర్ రావు మాట్లాడుతూ చాలా అరుదుగా లభ్యం అయ్యే రెండు తలల పాములను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన చంద్రశేఖర్, నవీన్, భాస్కర్ ముగ్గురు చిత్తూరు నల్లమల అడవి ప్రాంతంలో నుండి తీసుకువచ్చి విక్రయించేందుకుగాను రామచంద్రాపురం కు తీసుకువచ్చారు. రామచంద్రాపురం పట్టణంలోని జ్యోతి నగర్ కాలనీలో నివాసం ఉండే మాణిక్ రెడ్డి ఇంట్లో పాములను దాచారు వాటిని విక్రయించేందుకు మాణిక్ రెడ్డి ద్వారా కర్ణాటక రాష్ట్రానికి చెందిన భాష, రమేష్, రాఘవేందర్, విజయ్ కుమార్, సికిందర్ తో చర్చలు జరుగుతున్న సమాచారాన్ని రామచంద్రాపురం పోలీసులు, మియాపూర్ ఎస్ఓటి పోలీసులు పక్కా సమాచారంతో ఇంటిపై దాడి చేయగా వారి వద్ద నుండి 2 రెండు తలల పాములు, రూ 1,90,000 నగదు, 2 వాహనాలు, 10 మొబైల్ ఫోన్ లు, ఒకటి వెయిట్ మిషన్, టేప్ వంటి సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. 9 మంది నిందితులను అరెస్ట్ చేసి, వారిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా రెండు తలల అరుదైన పాములను విక్రయిస్తున్న ప్రధాన మైన వ్యక్తులు గోపాల్, యుగంధర్, ప్రసాద్ లను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

### మూఢనమ్మకాలతో విక్రయాలు

అరుదైన రెండు తలల పాములను కొంతమంది మూఢనమ్మకాలతో విగ్రహాలు చేస్తున్నారని, తద్వారా ఇలాంటి పాములు రోజుకు అంతరించిపోతున్నాయి. ప్రజలకు హాని చేయకుండా మట్టి, క్రిములను తిని జీవనం సాగించే ఇలాంటి అరుదైన పాములు మట్టి ప్రాంతాలలో సంచరిస్తాయి. ప్రస్తుతం జనావాసాల మూలంగా ఇలాంటి పాములు జీవించ లేకపోతున్నాయి. వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి వీరికి ఇతర రాష్ట్రాలతో, దేశాలతో ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో సైతం దర్యాప్తు సాగిస్తాం.

- డీఎఫ్ఓ శ్రీధర్ రావు

## బీబో కార్మికులకు వేతనాలు పెంచాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

బీబో కార్మికులకు వేతనాలు పెంచాలని, పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి అన్నారు. శుక్రవారం బీబో పరిశ్రమ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ బీబో పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నెలనెలా వేతనాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నా యజమాని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కార్మికులు చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతున్నారన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలన్నారు. కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీబో పరిశ్రమ నాయకులు జరీనా, ఎల్లయ్య, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో లాభాలు బాగు

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్




నవ తెలంగాణ కొండపాక

ఆయిల్ ఫాం సాగు అత్యంత లాభదాయకమైన పంటగా తెలుపుతూ తప్పనిసరిగా ఈ సంవత్సరం లక్ష్యాన్ని చేరుకునేలా అందరూ పని చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ఆయిల్‌ఫాం సాగుపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ అధికారులు, మండల ఏఓ, ఏడీఓ, ఏఈఓలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ ఫాం సాగులో ఎంతగానో పురోగతి సాధించినందుకుగాను అధికారులను అభినందించారు. అదే ఉత్సాహం తో ఈ సంవత్సర లక్ష్యాన్ని చేరుకునేలా పనిచేయ్యాలని సూచించారు. రైతుల వద్దకి వెళ్లి అయిల్ సాగుకు ముందుకు వచ్చేలా ప్రేరేపించాలి. మార్చి 31 లోపు తప్పనిసరిగా ఈ సంత్సర లక్ష్యం న్ని చేరుకునేలా అందరూ అధికారులు సమన్వయం తో పని చెయ్యాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఏఓ, ఏడిఏ, ఏఈఓ లు పర్యటించి ఎంచుకున్న వ్యవసాయ క్షేత్రాన్ని డిడి-పేమెంట్ కాగానే భూమిని చదును చెసి పిట్ మెంట్ మార్కింగ్, ట్రెంచింగ్ చెపించాలి. ఆయిల్ ఫ్రెడ్ అధికారులు కొఠారి, జైన్, గ్లోబల్ మరియు ఇతర కంపెనీలు త్వరగా పరికరాలను సమకుర్చుకోవాలి. రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేందుకు అయిల్ ఫ్రేడ్ అధికారులు ప్రతి మండలానికి ఒకరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అయిల్ ఫ్రేడ్ మేనేజర్ సుధాకరరెడ్డి కి తెలిపారు. డ్రీప్ కంపెనీలు పని పూర్తి చేశాక ఎవైనా సాంకేతిక సమస్యలు వస్తే రైతులు ఆందోళన చెందకుండా ఏఓ, ఏఈఓ, ఆయిల్ ఫ్రేడ్ అధికారులు తరుచుగా కలుస్తుండాలి. ఆయిల్ ఫాం డైరీని ప్రతిరైతుకు అందించాలి. పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మార్చి 31లోపు టార్గెట్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చెయ్యాలి. మలి విడత సమావేశం లోపు పనుల్లో ఇంకా మెరుగైన పురోగతి సాధించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఉద్యాన వన శాఖ అధికారి రామలక్ష్మి, ఆయిల్ ఫ్రెడ్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పారిశ్రామిక సంస్థ సేవాభావంలో ముందుండాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్ రూరల్

పారిశ్రామిక సంస్థలు ప్రతి విషయంలో సేవాభావంతో ముందు ఉండాలని, జిల్లా సమగ్రాభివృద్ధిలో సామాజిక బాధ్యతగా ప్రతి పారిశ్రామిక సంస్థ తమ వార్షిక లాభాలలో 2 శాతం సీఎస్ఆర్ నిధులు అందజేయవలసిందిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా కోరారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్లు ప్రతిమాసింగ్, రమేష్‌లతో కలిసి పారిశ్రామకవేత్తలతో మాట్లాడుతూ పరిశ్రమల చట్టం ప్రకారం ప్రతి పారిశ్రామిక సంస్థ తమ లాభాలలో 2 శాతం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సిఎస్ ఆర్ కింద సామాజిక సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయాల్సి ఉంటుందని అన్నారు. మన జిల్లాలో కొందరు చిన్న చిన్న పారిశ్రామిక వేత్తలు కూడా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం శుభసూచకమన్నారు. చాలా మంది పారిశ్రామిక వేత్తలు జిల్లా యంత్రాంగానికి సరైన సమాచారం అందించకుండా ప్రాధాన్యత లేని పనులకు సి.ఎస్.ఆర్. నిధులను ఖర్చు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, తద్వారా అత్యవసర ప్రజావసర పనులను చేపట్టలేకపోవుచున్నామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన ఊరు మన బడి, హరిత హారం వంటి ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలకు నిధుల కొరత లేదని, అలాంటి కార్యక్రమాలకు కొందరు పారిశ్రామిక వేత్తలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. పారిశ్రామికవేత్తలు తమ సి.ఎస్.ఆర్. నిధులలో 30 నుండి 40 శాతం మేర స్థానిక అవసరాల నిమిత్తం ప్రజా ప్రతినిధుల కోరిక మేరకు ఖర్చు చేసిన, మిగతా 60 శాతం సి.ఎస్.ఆర్. ఫండ్ కు బదలాయిస్తే జిల్లాలో ఏ ప్రాంతంలో అత్యవసర పనులు చేపట్టాలో గుర్తించి జిల్లా యంత్రంగం ద్వారా చేపట్టుటకు వీలుంటుందని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో చిన్న చిన్న మరమ్మతులు, మురుగు కాలువల నిర్మాణం, కళాశాలల్లో ఫర్నీచర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో మంచి నీటి సౌకర్యం, విద్యుత్ వంటి కనీస మౌలిక వసతులు, మాతా శిశు సంరక్షణ కేంద్రంలో అటెండంట్స్‌కు షెడ్ల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణ, అటవీ ఆధారిత తదితర కార్యక్రమాలు చేపట్టడానికి, ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందించడానికి వీలుంటుందన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణ మూర్తి, సి.పై.ఓ. మహమ్మద్ కాసిం, ఫారెస్ట్ ప్లస్ ప్రాంతీయ అధికారి సాయిలు, జిల్లాలోని 14 పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను శుక్రవారం అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్నా పత్రాలను తెరిచారా, పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి అందుబాటులో ఉందా అన్న విషయాలను పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తుతో నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని చీఫ్ సూపర్డెంట్ లకు ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు ఉన్నారు.



## ప్రజలు కంటి పరీక్షలు చేసుకోవాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రోగ్రాం అత్నూర్ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సంగ్రామ్ పాటిల్ తెలిపారు. శుక్రవారం అత్నూర్ గ్రామ పంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. న్యా ల్కల్ ఆసుపత్రి వైద్యులు శ్వేత ప్రియ, సంగ్రామ్ పాటిల్ , రఫీ యొద్దిన్ , మాజీ జెడ్పిటిసి శివాజీ పాటిల్ , వసీమ్ , పంచాయతి కార్యదర్శి సరిన్ రాజ్ , ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ , వార్డ్ మెంబర్ , ఆశ వర్కర్లు గ్రామస్తులు ఉన్నారు.

## పరీక్ష ప్యాడ్లు పంపిణీ



నవతెలంగాణ-జహీరాబాద్

సంఘ సేవయే లక్ష్యంగా పెట్టుకున్న రాందాస్ అగర్వాల్ కృషిని ఇంకింత ముందుకు తీసుకెళ్తాం ఆర్యవైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నామరవికిరణ్ అన్నారు. శుక్రవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఫౌండర్ చైర్మన్ రాందాస్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా పిలుపుమేరకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నామ రవి కిరణ్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ గృహంలో 50 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశామన్నారు. న్యాయవాది అనుష గుప్త, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నాయకులు గౌతమ్ పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో చంద్రశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్

మునిసిపల్‌లోని సాయిబాబా మందిరం దగ్గర ఉపాధ్యాయుడు విజేందర్‌రెడ్డి నూతన గృహప్రవేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, గోవర్ధన్ రెడ్డి, నర్సింహా రెడ్డి, బసి రెడ్డి, రాజు, అల్లభక్షి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మునుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మహిళా కార్యకర్త పార్వతమ్మ కుమార్తె వివాహానికి మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, పెద్ద గోపులారం ఎంపిటిసి పాండు, మునిపల్లి ఎంపీటీసీ విజయ సుధాకర్ రెడ్డి, నరేందర్ గౌడ్, తాటిపల్లి సర్పంచ్ అంజిరెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యమ్మ భౌతికకాయానికి నివాళి



నవతెలంగాణ-మనూర్

మనూర్ మండలంలోని పుల్కుర్తి గ్రామ సీనియర్ నాయకులు పోతుల సంగారెడ్డి తల్లి మాజీ సర్పంచ్ పోతుల సత్యమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని పి.చంద్రశేఖర్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నూతన బైక్ షో రూం ప్రారంభం



నవతెలంగాణ-నారాయణఖేడ్

పట్టణంలోని బస్ డిపో వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కేఎస్ఆర్ ఎలక్ట్రిక్ బైక్ షోరూంను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,ఎంపీపీ తనయులు క్ర రమేష్ చౌహాన్,జుజాల్పూర్ సర్పంచ్ జైపాల్ రెడ్డి,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ ఫ్యాషన్ మెన్స్ వేర్ ప్రారంభించిన డీసీసీబీ ఉపాధ్యక్షులు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని కర్డ స్కూల్ సమీపంలో అర్బన్ ఫ్యాషన్ మెన్స్ వేర్‌ను శుక్రవారం రిబ్బన్ కట్ చేసి డీసీసీబీ ఉపాధ్యక్షులు పట్నం మాణిక్యం ప్రారంభించారు. యజమాని వినయ్ పట్నం మాణిక్యంను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పిఎంకె యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాధారణ వేడుకలో చంద్రశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్

చాప్ట గ్రామానికి చెందిన ధత్తురెడ్డి పిల్లల నూతన వస్త్రధారణలో పట్లోల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీరాజు, శ్రీనివాస్ రెడ్డి, శివ, అల్లభశి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ ఒకరితో.. నిశ్చితార్థం ఇంకొకరితో

- పెళ్లి చేసుకుంటానని యువతిని మోసం చేసిన ఎంపీపీ కొడుకు
- ఆరేళ్లుగా ప్రేమించి వేరే యువతితో నిశ్చితార్థానికి రెడీ
- ఆత్మహత్యా యత్నం చేసిన యువతి
- హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాధితురాలు

నవతెలంగాణ - రామచంద్రాపురం:

అతను బీఆర్ఎస్ పార్టీకి చెందిన మండల ప్రజాప్రతినిధి పుత్రరత్నం.. ఆమె సివిల్స్కి ప్రిపేర్ అవుతున్న యువతి. కాలేజీలో చదివే రోజుల నుంచే ప్రేమ, ఆరేళ్లుగా ఒకరంటే ఒకరికి ప్రాణంగా ప్రేమించుకున్నారు. ఆ ప్రేమికుడు ఉన్నట్టుండి వేరే అమ్మాయితో నిశ్చితార్థానికి రెడీ అయ్యాడు. ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి మోసం చేయడంతో ఆ యువతి ఆత్మహత్యా యత్నం చేసింది. ప్రస్తుతం హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సంఘటన గురువారం రామచంద్రాపురంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండల ఎంపీపీ ఈర్ల దేవానంద్ చిన్న కుమారుడు ఈర్ల ప్రశాంత్ రామచంద్రాపురానికి చెందిన యువతి ఆరేళ్ల క్రితం పటాన్చెరు పరిధిలోని ఇంజినీరింగ్ కాలేజీలో కలిసి చదువుకున్నారు. కాలేజీ రోజుల నుండే వారిద్దరూ ప్రేమించుకుంటున్నారు. ఆరు సంవత్సరాలుగా వారి ప్రేమాయణం కొనసాగుతుండగా ప్రశాంత్ ఉన్నట్టుండి వేరే అమ్మాయితో నిశ్చితార్థం చేసుకోవడానికి సిద్ధపడాడు. శుక్రవారం ప్రశాంత్ నిశ్చితార్థం జరిపేందుకు పెద్దలు ఏర్పాట్లు చేస్తుండగా



గురువారం ప్రశాంత్ ప్రియురాలు నేల్ పాలిష్ తాగి ఆత్మహత్యా యత్నం చేసింది. యువతి తల్లిదండ్రులు గమనించి పటాన్చెరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సకాలంలో హాస్పిటల్కు తీసుకెళ్లడంతో యువతి ప్రాణాలతో బయటపడింది. ప్రస్తుతం యువతి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు డాక్టర్లు ప్రకటించారు. విషయం తెలుసుకున్న ప్రశాంత్ కుటుంబ సభ్యులు హాస్పిటల్ వద్దకు చేరుకొని యువతి కుటుంబీకులతో బేరసారాలు చేసేందుకు ప్రయత్నించారు. రాత్రి వరకు ప్రశాంత్ కుటుంబం నుంచి ఎలాంటి హామీ రాకపోవడంతో యువతి తండ్రి ఆర్సీపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

### పెళ్లి చేసుకోకపోతే చచ్చిపోతా: బాధిత యువతి

ఎంపీపీ కొడుకు ప్రశాంత్ తనను మోసం చేశాడని, తనను పెళ్లి చేసుకోకపోతే చావే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేసింది. గత ఏడాది జూన్లో తనను ప్రెగ్నెంట్ కూడా చేశాడని అప్పుడే ఇంట్లో చెప్పి పెళ్లి చేసుకుందామని కోరినా మాయమాటలతో దాట వేశాడని ఆరోపించింది. వేరే పెళ్లికి రెడీ అవుతున్నాడని తెలిసి నిలదీయగా తన నంబర్ బ్లాక్ లిస్ట్లో పెట్టాడని, కావాలనే తనను వాడుకున్నాడని యువతి వాపోయింది. తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, పెళ్లి చేసుకోకపోతే ఇక్కడే సూసైడ్ చేసుకుంటానని హెచ్చరించింది.

### ఆది నుంచీ వివాదాల్లో ఎంపీపీ కుటుంబం

అమీన్పూర్ మండల ఎంపీపీ ఈర్ల దేవానంద్ కుటుంబం మొదటి నుంచీ ఏదో ఒక వివాదంలో ఉంటోంది. కొత్తగా ఏర్పడిన అమీన్పూర్ మండలానికి మొట్ట మొదటి ఎంపీపీ అయిన దేవానంద్ గతంలో గోవా ట్రిప్కు వెళ్లి అక్కడ ఓ హత్య కేసులో ఇరుక్కున్నాడు. ఇంకా ఆ కేసు అక్కడి కోర్టులో నడుస్తోంది. ఎంతో మందిని మోసం చేసి డబ్బులు కాజేసిన సన్ పరివార్ కేసులో కూడా దేవానంద్ కుటుంబ సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. ఆ కేసు కూడా ఇంకా కొనసాగుతూనే ఉంది. స్థానికంగా జరిగే అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ కబ్జాదారులకు సపోర్ట్ చేస్తున్నారనే రూమర్లు ఎక్కువగానే ఉన్నాయి. ఇలా ఎంపీపీ, కుటుంబ సభ్యులు స్థానికంగా ఏదో ఒక వివాదంలో ఉంటూనే ఉన్నారు.

### ఈర్ల ప్రశాంత్‌పై కేసు నమోదు

ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసి మరొకరితో నిశ్చితార్థం జరిపేందుకు ప్రయత్నించిన ఈర్ల ప్రశాంత్‌పై కేసు నమోదు చేసినట్లు రామచంద్రాపురం పోలీసులు తెలిపారు.

# ఎనిమిది దాటినా తెరచుకోని మోడల్ పాఠశాల గేటు

- మోడల్ పాఠశాల సిబ్బంది ఇష్టారాజ్యం

నవతెలంగాణ-వట్‌పల్లి

విద్యా వ్యవస్థను బలోపేదం చేయడానికి ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నా మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది నిర్వాకం కారణంగా ప్రభుత్వ లక్ష్యం తూట్లు పడుతోంది. ఈ నెల 15 నుంచి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఒంటిపూట బడులను ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యా బోధన చేపట్టాలని, మధ్యాహ్న భోజనం అందించిన తర్వాత పాఠశాలల పని వేళలను ముగించాలని విద్యాశాఖ స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. మండలంలోని పోతులబొగూడ శివారులోని మోడల్ పాఠశాల సిబ్బంది మాత్రం ప్రభుత్వ ఆదేశాలను సైతం పట్టించుకోకుండా సమయపాలన పాటించడం లేదు.





సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. శుక్రవారం ఉదయం 8 గంటలు దాటినా మోడల్ పాఠశాల మెయిన్ గేటు తాళం వేసి ఉంది. లోపల మోడల్ పాఠశాల ద్వారం కూడా తెరవలేదు. సమయానికి సిబ్బంది తాళం తీయకపోవడంతో పీఈటీతో పాటు విద్యార్థులు బయటే ఉండాల్సి వచ్చింది. మోడల్ పాఠశాలలోని కొందరు టీచర్లు, సిబ్బంది 15 రోజులకు ఒకసారి పాఠశాలకు వచ్చి హాజరు పట్టికలో సంతకాలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇదే పాఠశాలలో రెగ్యులర్ విధులు నిర్వహించిన ఉపాధ్యాయుడు ప్రిన్సిపాల్ వేధింపులను తట్టుకోలేక స్వచ్ఛందంగా వెళ్లిపోయినట్లు తెలిసింది. ప్రిన్సిపాల్ నిర్లక్ష్య ధోరణితో మోడల్ పాఠశాలలో విద్యా వ్యవస్థ భ్రష్టుపట్టిందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆధార్ కార్డ్ అప్ డేట్ చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి

పదేళ్ల వ్యవధి దాటిన ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకోవాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ ను అప్ డేట్ చేసుకోవడం వల్ల పలు ప్రయోజనాలు పొందవచ్చున్నారు.వివిధ ప్రభుత్వ పథకాలకు, బ్యాంకు సేవలకు ఆటంకాలు లేకుండా ఉండేందుకు గాను పదేళ్ల క్రితం ఆధార్ పొందిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించారు. బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు, ఆదాయ పన్ను రిటర్నులు దాఖలు చేసేందుకు, దేశవ్యాప్తంగా ఏ ప్రాంతం నుండి అయినా పొందేందుకు అప్ డేట్ చేసుకున్నఆధార్ ఉపయోగపడుతుందని వివరించారు. పేరు, పుట్టిన తేదీ, చిరునామా తదితర వివరాలతో కూడిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించి సమీపంలో గల ఆధార్ కేంద్రాలలో అప్ డేట్ చేసుకోవాలని సూచించారు. %https://myaadhaar.uidai.gov.in% వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ లో కూడా ఆధార్ అప్ డేట్ చేసుకోవచ్చని తెలిపారు. సలహాలు,సందేహాల నివృత్తికి 1947 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చని తెలిపారు. జిల్లా ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఆధార్ నవీకరణకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా రూపొందించిన వాల్ పోస్టర్లను, కరపత్రాలను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ గోపాల్ రెడ్డి, మహిళ శిశు సంక్షేమ అధికారి పద్మావతి,ఈ-సేవ జిల్లా మేనేజర్, ఈ డిస్టిక్ మేనేజర్, ఎన్ఐసి డి ఐ ఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సౌత్ జోన్ రోడ్ సైక్లింగ్ పోటీలకు వెళ్లిన క్రీడాకారిణీలు



నవతెలంగాణ - సిద్దిపేట

హైదరాబాదులో ఈ నెల 18, 19న జరుగుతున్న ఖేలో ఇండియా ఉమెన్స్ సౌత్ జోన్ రోడ్ సైక్లింగ్, లీగ్ పోటీలకు జిల్లా ఖేలో ఇండియా సెంటర్ నుంచి 10 మంది బాలికలు వెళ్లినట్లు జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి నాగేందర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కేటగిరి 12, 16, 18 సంవత్సర వయసు గలవారికి హైదరాబాద్‌లో రెండు రోజులు ఉమెన్స్ సౌత్ జోన్ రోడ్ సైక్లింగ్ పోటీలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు ప్రత్యేక చొరవతో సిద్దిపేట క్రీడారంగంలో అద్భుతంగా ప్రగతి సాధించిందని, అన్ని రకాల క్రీడలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కోచ్ కాటమీది సంజీవ్, సామలేటి మహేష్‌లు విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# గీతం బీస్కూల్‌లో ఫ్రాడ్ అనలిటిక్స్ వర్క్‌షాప్

నవతెలంగాణ - పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ అకౌంటింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 31న ఫ్రాడ్ అనలిటిక్స్ అండ్ ఫోరెన్సిక్ అకౌంటింగ్‌పై ఒకరోజు ఆన్ లైన్ వర్క్ షాప్ నిర్వహించనున్నారు. అంతర్జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఐఎస్ఓసీ)తో కలిసి దీనిని నిర్వహిస్తున్నట్టు అకౌంటింగ్ విభాగాధిపతి డాక్టర్ గుత్తి ఆర్.కె.ప్రసాద్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.తాజా మోసపు పోకడలు, ఫోరెన్సిక్ అకౌంటింగ్ పద్ధతులపై ఈ వర్క్ షాప్ లోతైన అవగాహనను కల్పిస్తుందని, ఇందులో పాల్గొనేవారికి, వారు పనిచేసే సంస్థలను రక్షించడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానాన్ని అందిస్తుందన్నారు. సంస్థలలో మోసానికి గల కారణాలు-పర్యవసానాలను అర్థం చేసుకోవడంబీ మోసం తాజా పోకడలు, ఆ వాతావరణాన్ని పసిగట్టడంబీ ఫోరెన్సిక్ అకౌంటింగ్ పద్ధతులను నేర్చుకోవడంబీ మోసాన్ని గుర్తించి, అర్థం చేసుకోవడానికి ఫోరెన్సిక్ అకౌంటింగ్ ను ఎలా వినియోగించాలి వంటి అంశాలపై అవగాహన ఏర్పరచడం ఈ కార్యశాల లక్ష్యంగా డాక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. యూజీ, పీజీ విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు, అధ్యాపకులు, కార్పొరేట్లో పనిచేసే ఎగ్జిక్యూటివ్లు, అకౌంటింగ్ ప్రొఫెషనల్స్-ప్రాక్టీషనర్లు డైరెక్ట్ టు డివెస్ట్ పద్ధతిలో జరిగే ఈ కార్యశాలలో పాల్గొనవచ్చన్నారు. అమెరికాలోని డెలాయిట్ ఫోరెన్సిక్ మేనేజర్ ఆశిష్ అగర్వాల్‌బీ భారత చార్టర్డ్ అకౌంట్స్ ఇన్స్టిట్యూట్ కు చెందిన చార్టర్డ్ అకౌంటెంట్ సతీష్ అడ్డా, ఢిల్లీలోని క్రైస్ట్ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ అభిషేక్ మహేశ్వరిబీ సాఫ్ట్వేర్ కన్సల్టెంట్-డేటా అనలిస్ట్ జ్యోతి రంజన్ నాయక్ ఈ కార్యశాలలో ప్రధాన వక్తలుగా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు తను పేర్ల నమోదు, రుసుము తదితర వివరాల కోసం డాక్టర్ బి.రమేష్ (98496 25937) డాక్టర్ చంద్రభాను దాస్ (99380 78219)లను సంప్రదించాలని లేదా %rbishett@gitam.edu, cdas@gitam.edu% కు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

పాములపర్తి గ్రామానికి చెందిన చిన్నబోయిని ప్రభాకర్‌కు రూ. 6 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంత్రి హరీశ్ సహకారంతో శుక్రవారం ఎఫ్‌డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు కర్ణాకర్ రెడ్డిలు అందజేశారు.

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు
- ఏటి ఆంజనేయులు

నవతెలంగాణ-నంగునూరు

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఏటి ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం నంగునూరు మండలంలోని పాలమాకుల గ్రామంలో బీఎస్పీ జిల్లా నాయకులు ఏటి ఆంజనేయులు మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన దీక్ష చేస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టును ఖండించారు. వెంటనే బేషరతుగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా ప్రశ్నాపత్రాల లీకేజీలు సమర్థిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట కాల యముడుగా మారిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధానంలో విఫలమైందని విమర్శించారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఒంటెద్దు పోకడలతో నైజాంను తలపించే విధంగా పోలీసు సైన్యంతో బహుజన ఉద్యమకారులను అణిచివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి లిక్కర్ స్కేమ్‌లో దోషులను జైలుకు పంపాలని సూచించారు. పేపర్ లీకేజీ స్కామ్‌లో దోషులను జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అన్యాయాలకు కారణమైన దుండగులపైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించాలని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరాహార దీక్ష చేస్తే అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చేతనైతే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు .రాబోయే కాలంలో దొరల పాలనను అంతం చేసి కార్మిక, కర్షక, నిరుద్యోగ, మహిళల, బడుగు బలహీన వర్గాల పక్షాన బహుజన సమాజ్ పార్టీ ఉద్యమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల సెక్టార్ అధ్యక్షుడు గుండెల్లి అశోక్ యాదవ్,బీసీ మండల నాయకులు బస్వరాజ్ స్వామి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయాల నిర్మాణం కోసం భూమి పూజ

నవతెలంగాణ-తొగుట

పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయాలను నిర్మాణం కోసం భూమి పూజ చేశామని సర్పంచ్ బొడ్డు నర్సింలు అన్నారు. శుక్రవారం మండలంలోని చందాపూర్ గ్రామంలో ఉన్న పోచమ్మ గుళ్లను నిర్మించడానికి గ్రామ ప్రజలందరి సమక్షంలో పనులను ప్రారంబించామని తెలిపారు. ముందుంద గుడి అభివృద్ధికి సహకారం ఉంటుందని గ్రామ పెద్దలు ముందుకు రావడంతో ఈ నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామచంద్రం, మత్స్యశాఖ డైరెక్టర్ అక్కార సత్తయ్య, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 47 మంది గైర్హాజరు

నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా దుబ్బాక పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మూడు పరీక్షా కేంద్రాల్లో 731 మంది హాజరు కాగా, 47 మంది గైర్హాజరయ్యారు. ఎస్ ఆర్ జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మూడో రోజైన శుక్రవారం పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్‌షెట్కార్



నవతెలంగాణ- కల్హేర్

నిజాంపేట మండలం దామరచెరువు గ్రామానికి చెందిన నాయీబ్రాహ్మణ అంజయ్య కుమారుడి వివాహం స్వగ్రామంలో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్‌షెట్కార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిర్గాపూర్ మండలంలోని పోచపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ జలీల్ కుమారుని వివాహానికి టిపిసిసి సభ్యులు కే శ్రీనివాస్ తో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిర్గాపూర్ మండలంలోని వంగ్దళ్ గ్రామా సర్పంచ్ భీమ్ రావు మనవరాళ్ల నూతన వస్త్రధారణ కార్యక్రమానికి హాజరై చిన్నారుల ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బల కిసాన్. మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్.నారాయణఖేడ్ పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు పటేల్. నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు. నగల్ గిద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

నవతెలంగాణ-సంగారెడ్డి

ఇంటర్ పరీక్షల్లో భాగంగా శుక్రవారం ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ పరీక్షకు జిల్లాలో 95.75 శాతం అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. మొత్తం 20,152 మంది విద్యార్థులకు గాను 19,296 మంది విద్యార్థులు హాజరయ్యారని, 856 మంది గైరాజరైనట్లు తెలిపారు. డిఇసి మెంబర్లు 5 పరీక్షా కేంద్రాలను, హెచ్ పి సి సభ్యులు 3 , ఫ్లయింగ్ స్క్వాడ్స్ 10, సిట్టింగ్స్ స్క్వాడ్స్ 4 కేంద్రాలను, డి ఐ ఈ ఓ 2 కేంద్రాలను సందర్శించారని తెలిపారు.

## పలు శుభకార్యాలలో జెడ్పీటీసీ

నవతెలంగాణ- కల్హేర్



కల్హేర్ మండలంలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన కమ్మరి సాయిలు మేనకోడలు వివాహం శుక్రవారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి కల్హేర్ జడ్పిటిసి నరసింహారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిజాంపేట మండలంలోని నాగనికుంట తండా గ్రామానికి చెందిన రవి నాయక్ నూతల గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాపర్తి గ్రామానికి చెందిన పంట వివాహం గురువారం బీచ్కుంద గ్రామంలో జరిగినందున జడ్పిటిసి శుక్రవారం వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులు నా ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, కల్హేర్ మండల్ రైతు బందు అధ్యక్షులూ దుర్గరెడ్డి. పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి. రాపర్తి గ్రామ సర్పంచ్ శ్రావణ్ కుమార్. దేవునిపల్లి సర్పంచ్ భర్త భూపాల్ . ఉప సర్పంచ్ మల్లేశం. బిఆర్ఎస్ నాయకులూ ఇస్మాయిల్ పటేల్. కృష్ణమూర్తి .సాయిలు. పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నవతెలంగాణ-కంగ్టి



మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో డ్వాక్రా మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంగీత వెంకట్ రెడ్డి, ఆంజనేయులు సేట్, ఏపీవో ధన్‌రాజ్, సీసీలు రాజుపాటిల్, కల్లప్ప, సంతోష్, సీవో తుకారాం తదితరులు పాల్గొన్నారు,

## విహహా వేడుకల్లో పాల్గొన్న నగేష్ షేట్కర్



నవతెలంగాణ-నారాయణఖేడ్

మద్వర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ అంజయ్య కుమారుని వివాహానికి నగేష్ షేట్కర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు పటేల్, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు నగల్ గిద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ ,మారుతి మాజీ సర్పంచ్, కిస్ట గౌడ్,మల్ల గౌడ్ పాల్గొన్నారు.

## శుభకార్యానికి హాజరైన వై నరోత్తం



నవతెలంగాణ-జహీరాబాద్, కోహీర్

కార్యకర్తల సంక్షేమమే తమ లక్ష్యమని టిపిసిసి నాయకులు వై నరోత్తం అన్నారు. శుక్రవారం కోహిర్ మండలం చింతల్ ఘాట్ చౌరస్తా వద్ద గల యాదుల్లా హుస్సేన్ దర్గా వద్ద ఎంపీటీసీ మల్లన్న పాటిల్ సోదరుడు సంగన్న పాటిల్ నిర్వహించిన శుభకార్యంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, కోహిర్ ఎంపీపీ ఉపాధ్యక్షులు షాకిర్ అలీ,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్,కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్,మహ్మద్ యూసుఫ్,ఇక్బాల్, బస్వరాజ్,శ్రీనివాస్,బాల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్



చల్లగిద్దా తండా గ్రామానికి చెందిన జాదవ్ పండిత్ నాయక్ కూతురి పెళ్లి వేడుకలో పట్లోల సుధాకర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పండరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గిరిధర్ చౌహన్.నెహ్రు నాయక్. సర్దార్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ హెల్త్ కిట్ పంపిణి చేసిన డాక్టర్ రజాక్, ఫార్మసిస్ట్ జ్యోతి



**నవతెలంగాణ-సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా పుల్కల్ లోని కేజీబీవీ ప్రభుత్వ హాస్టల్లో పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయుష్ హెల్త్ కిట్, రాగి లడ్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ యూనియన్ వైద్యులు డాక్టర్ రజాక్, ఫార్మసిస్ట్ డి జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు

- టీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మైనంపల్లి రోహిత్



**నవతెలంగాణ-నర్సాపూర్ :** మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మైనంపల్లి రోహిత్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని ఓ వివాహానికి హాజరైన సందర్భంగా మైనంపల్లి రోహిత్ విలేకరులతో మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండలానికి రూ.1.25 లక్షల చొప్పున మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి మండలానికి ఒక ప్రభుత్వ పాఠశాలను దత్తతగా తీసుకొని సకల సౌకర్యాలతో ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అనాథలైన నిరుపేద అనాథ పిల్లలు 17 సంవత్సరాల వయసు లోపు ఉన్నవారికి రూ.25 వేల చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు. తన తండ్రి మైనంపల్లి హనుమంతరావు అడుగుజాడల్లో నడుస్తూ సేవలు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపూర్ సర్పంచ్ ఇస్రాత్ ఫాతిమా అబ్బుబాయ్, బాబా బాయ్ మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## గిఫ్ట్ ఎ స్మైల్ ఇంటిని పరిశీలించిన జెడ్పీటీసీ.



**నవతెలంగాణ-నిజాంపేట**

కేసీఆర్ జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని నస్కల్ గ్రామంలోని గ్రామానికి చెందిన నిరుపేద అయిన మెట్టు బాబుకు గిఫ్ట్ ఎ స్మైల్ కింద తన స్వంత ఖర్చులతో నూతన గృహాన్ని నిర్మించి ఇస్తానని జెడ్పీటీసీ విజయ్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ మేరకు కొనసాగుతున్న ఇంటి నిర్మాణ పనులను శుక్రవారం పర్యవేక్షించారు. ఇంటికి కావలసిన పనులను త్వరిత గతిన పూర్తి చేసి త్వరలోనే గృహప్రవేశ కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో చల్మెడ సర్పంచ్ నరసింహారెడ్డి, దేశెట్టి లింగం, గరుగుల శ్రీనివాస్, జీపీ.స్వామి, మెట్టు స్వామి, లింగం, వెంకటేష్, దుర్గ భవాని యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



**నవ తెలంగాణ-మెదక్ టౌన్**

కాలకృత్యాల కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లి ప్రమాదవశాత్తు మల్లెం చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలోని నర్సిఖేడ్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అయ్యాంగారి ప్రభాకర్ (48) ఈ నెల 13వ తేదీన ఉదయం ఇంటి నుంచి బయలుదేరి మల్లం చెరువు దగ్గర కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లాడు. పప్రమాదశాత్తు ప్రభాకర్ చెరువులో పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుర్లు ఉన్నారని పేర్కొన్నారు. భార్య యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మెదక్ పట్టణ పోలీసులు తెలిపారు.

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే




**నవతెలంగాణ-నిజాంపేట**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీ విగ్రహం వరకు సీసీ రోడ్డు పనులకు ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ నిధులలో భాగంగా దాదాపు రూ.1.30 కోట్ల వరకు సిసి రోడ్ల కోసం మంజూరు చేశామన్నారు. నిజాంపేట మండలానికి 18 వేల ఎకరాలకు సాగునీరు అందించడం కోసం కొండపోచమ్మ మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నుంచి కాల్వల ద్వారా నిజాంపేట మండలంలోని చెరువులను నింపడం జరుగుతుందన్నారు. 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు, మెదక్ నుంచి ఎల్కతుర్తి వరకు నేషనల్ హైవే రోడ్డు పనులు జరుగుతున్నందున నిజాంపేట మండల కేంద్రంలో బస్టాండ్ కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు, మెదక్ జిల్లాలో మెడికల్ కాలేజీ మంజూరు అయినందున త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. నిజాంపేట మండల కేంద్రంలో కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయడానికి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు, ఆరోగ్య ఉప కేంద్రం పనులు జరుగుతున్నాయని పీహెచ్‌సీ సెంటర్‌ను తప్పకుండా మంజూరు చేస్తానన్నారు. అనంతరం వెంకటాపూర్ బీఆర్ఎస్ నాయకులు దయాకర్ కూతురు పెళ్లికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మీనరసింలు, ఉప సర్పంచ్ బాబు, ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగరాజు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మావురం రాజు, లక్ష్మీ నరసింహులు నాయిని మహేష్ వెంకట్ స్వామి గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మండల అభివృద్ధికి నిధుల మంజూరు పట్ల హర్షం


ఎంపీపీ శేరి నారాయణరెడ్డి



**నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్**

మండల అభివృద్ధికి సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఎమ్మెల్సీ నిధులతో మండలంలో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని ఎంపీపీ నారాయణరెడ్డి శుక్రవారం అన్నారు. హవేలి ఘనపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి మంజూరు చేసిన పనులకు సంబంధించిన ధృవపత్రాలను ఎంపీపీ శేరి నారాయణరెడ్డి సంబంధిత సర్పంచులు, గ్రామ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ హవేలి ఘనపూర్ గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణంకు రూ.10 లక్షలు, బీసీ కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షలు, కూఛన్ పల్లి గ్రామం-ప్రకృతి వనంకు రూ.10 లక్షలు, సీసీ కెమెరాలకు రూ.10 లక్షలు, కొచ్చేరువు తండా గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు, వాడి గ్రామానికి సీసీ రోడ్ నిర్మాణానికి రూ.10 లక్షలు, రాజి పేట గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు, రాజి పేట తండా కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు రూ.10 లక్షలు, సర్దన గ్రామానికి సీసీ రోడ్ నిర్మాణంకు రూ.10 లక్షలు, జక్కన్న పేట గ్రామానికి సీసీ డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ.5 లక్షలు, పోచమ్మ రాల్ గ్రామానికి సీసీ డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ.5 లక్షలు, లింగసాన్ పల్లి గ్రామానికి సీసీ రోడ్ నిర్మాణంకు రూ.10 లక్షలు, ముతాయి కోట గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు, భూపతిపూర్ గ్రామానికి ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు, ఫరీద్‌పూర్ గ్రామానికి ఎస్టీ కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షలు, ముతాయిపల్లి గ్రామానికి సీసీ రోడ్ నిర్మాణంకు రూ.5 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సర్పంచులు సవిత నోముల శ్రీకాంత్, దేవా గౌడ్, సౌందర్య వినోద్, యామిరెడ్డి, మన్నె లక్ష్మీ నారాయణ, తారాబాయి జేమ్లా నాయక్,బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు శీను నాయక్, సిద్దిరెడ్డి, ప్రవీణ్, మాజీ సర్పంచ్ కిరణ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గోపాల్ రావులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ



**నవతెలంగాణ-హవెలిఘనపూర్**

హవేలీ ఘనపూర్ మండలం తొగిట గ్రామానికి చెందిన ఈగ వెంకట రెడ్డి కుమార్తె- పాపన్నపేట మండలం యూసుఫ్ పేట గ్రామానికి చెందిన టీచర్ వెంకట్రామిరెడ్డి కుమారుడు వివాహానికి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం మండలంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్‌లో నిర్వహించిన పెళ్లి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీతో పాటు హవేలి ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, సర్పంచులు దేవ గౌడ్, యామిరెడ్డి, లక్ష్మీనారాయణ, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నోముల శ్రీకాంత్, వినోద్, సిద్దిరెడ్డి, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన డీసీసీ అధ్యక్షులు



**నవతెలంగాణ-నిజాంపేట**

మండలంలోని కే.వెంకటాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు దయాకర్ కూతురు వివాహ వేడుకలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బక్కన్న గారి లింగం గౌడ్, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, ముత్యాల మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, చింతల స్వామి, నరేందర్, మోహన్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



**నవతెలంగాణ-చిలిపిచేడ్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ భీమయ్య అన్నారు. శుక్రవారం అజ్జమారి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఫైజాబాద్ పాఠశాలను సందర్శించారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ప్రేమలత, సీసీ పురుషోత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐకేపీ వివోఏల సమస్యలు పరిష్కరించాలి

- రెండవ రోజు సమ్మె
- సీఐటీయూ జిల్లా కోశాధికారి కే.నర్సమ్మ



**నవతెలంగాణ-మెదక్ టౌన్**

ఐకెపి వివోఎల సమస్యలు పరిష్కరించాలని మెదక్ జిల్లాలో రెండవ రోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి కే.నర్సమ్మ మాట్లాడుతూ ఐకెపి వివోఏ లు గత 19 సంవత్సరాలుగా గ్రామాలలో చిన్న మొత్తాల పొదుపు గ్రూపులపై పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలను కింది స్థాయిలో ప్రజలకు అమలు అయ్యేటట్లుగా చేయడమే కాకుండా గ్రామాలలో ప్రతి కుటుంబం తమ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచుకోవడం కోసం పొదుపు సంఘాలను ఉత్సాహపరిచి వారి కుటుంబాలను పెంచే విషయంలో వివోఏల కృషి కీలకపాత్ర వహిస్తున్నారన్నారు. బ్యాంకుల నుంచి తీసుకునే అప్పులు రుణాలను, లావాదేవీలను ప్రభుత్వానికి ప్రజలకు అందుబాటులో ఉండి, సేవలందిస్తూ పొదుపులను బలోపేతం చేస్తూ ప్రజలకు నిరంతరం సేవలను అందిస్తున్నారన్నారు. వీరికి ప్రభుత్వం నామమాత్రంగా రూ.3000 మాత్రమే చెల్లించి చేతులు దులిపేసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడిగా పనిచేసినప్పటికీ కనీస వేతనం అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి నెలకు రూ.26 వేల వేతనాన్ని నిర్ణయించి అమలు చేయాలన్నారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆన్లైన్ విధానాలని రద్దు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం చెల్లించాలని, ఇతర డిమాండ్లు పరిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఐకెపి వివోఏల సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏల్ సంఘం జిల్లా నాయకులు అశోకు, స్వరూప, విజయ, నర్సింలు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ రంగం సమాజానికి వెన్నుముక

- విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి
- తీసేందుకు సదస్సులు ఎంతో దోహదం
- ఐపీఎ ప్రెసిడెంట్ టీ.వీ నారాయణ



**నవతెలంగాణ-నర్సాపూర్**

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇటువంటి సదస్సులు ఎంతో దోహదపడుతాయని ఐపీఎ ప్రెసిడెంట్ టీ.వీ.నారాయణ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణ సమీపంలో విష్ణు ఫార్మసీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఔషద్ 2023 అంతర్జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సదస్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫార్మసీ రంగం సమాజానికి వెన్నుముక లాంటిదన్నారు. అనంతరం విష్ణు విద్యా సంస్థల చైర్మెన్ కే విష్ణురాజు మాట్లాడుతూ న్యూట్రిషుటికల్స్‌కు సంబంధించిన విషయాలను వివరిస్తూ వాటి ప్రాముఖ్యతను ప్రస్తుత కాలంలో వాటి అవసరాల గురించి వివరించారు. డాక్టర్ సిష్టాల రామకృష్ణ మాట్లాడుతూ ఫార్మసీరంగంలో ప్రయోగాలపై దృష్టి పెట్టాలన్నారు. వాటికోసం కళాశాలలోని ప్రయోగశాలలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, కన్వీనర్ సంతోష్, హెచ్‌వోడిలు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణ గౌడ్



**నవతెలంగాణ-నర్సాపూర్ :** శివంపేట మండలం గూడూరు గ్రామానికి చెందిన ఇబ్రహీంకు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి మంజూరు చేయించిన సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ లబ్దిదారుడికి అందజేశారు ఈ కార్యక్రమంలో గూడూరు సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్,ఆత్మ కమిటీ డైరెక్టర్ వెంకటేష్ ఉన్నారు.

## గజ్వాడలో నీటి సమస్యను పరిష్కరించాలి

**నవతెలంగాణ-రేగోడు**

గజవాడ గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ అనిత అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సరోజన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గజవాడ సర్పంచ్ అనిత మాట్లాడుతూ గజవాడ గ్రామంలో నీళ్ల సక్రమంగా రావడం లేదన్నారు. అదేవిధంగా మర్పల్లి సర్పంచ్ సిద్ధారెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతా రావమ్మ, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీపీ సరోజన, వైస్ ఎంపీపీ వినీల, ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ మనుమయ సంఘం పట్టణ కమిటీ కార్యవర్గం ఏర్పాటు

**నవతెలంగాణ-నర్సాపూర్**

నర్సాపూర్ పట్టణంలో శుక్రవారం విశ్వకర్మ మనుమయ సంఘం నర్సాపూర్ పట్టణ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశ్వకర్మ మనుమయ సంఘం నర్సాపూర్ పట్టణ నూతన కమిటీ అధ్యక్షులుగా వడ్ల నరేందర్ చారి, ఉపాధ్యక్షులుగా వడ్ల దయానంద చారి, ప్రధాన కార్యదర్శిగా కాళిదాస్ చారి, సహాయ కార్యదర్శిగా ప్రవీణ్ చారి, కోశాధికారిగా అంజనేయులు చారి, ప్రచార కార్యదర్శిగా దశరథ చారి, ముఖ్య సలహాదారుడుగా నరేందర్‌చారిలను ఎన్నుకున్నారు. విశ్వకర్మ మనుమయ సంఘం సభ్యులచే ఈ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి కృపాచారి, పట్టణ మాజీ అధ్యక్షులు సదానంద చారి, నాయకులు శ్రీరాములు చారి, లింగం చారి నాగరాజు చారి, సతీశ్ చారి, గోవింద చారి, అంజయ్య చారి, తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో రుణాలు చెల్లిస్తేనే వడ్డీ లేని రుణం

టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్



**నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్**

మహిళా సంఘాల ద్వారా రుణాలు పొందిన గ్రూపుల మహిళలు సకాలంలో రుణాలను చెల్లిస్తేనే వడ్డీ లేని రుణాలు వర్తిస్తాయని, ప్రతి ఒక్కరు రుణాలు చెల్లించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సర్పంచ్ ప్రభావతి, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మనోహరాబాద్ మండల సమైక్య పరిధిలోని కోనయపల్లి పీటి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందజేసిన వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ ప్రభావతి, భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్‌లు మాట్లాడుతూ మహిళా సంఘాలకు 26 సంఘాలకు రూ.5,46,521 మంజూరు కావడం జరిగిందన్నారు. వడ్డీలేని రుణాల ప్రొసిడింగ్‌లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ప్రతి నెల నెల సంఘాలు రీపేమెంట్ చేస్తేనే వడ్డీ లేని రుణాలు రావడం జరుగుతుందన్నారు. ఏపిఎం పెంట గౌడ్ తెలియజేశారు ప్రతి నెల అన్ని సంఘాల వాళ్లు పదవ తేదీ లోపల అసలు వడ్డీ చెల్లించాలన్నారు. వడ్డీ చెల్లించడంతో వడ్డీలేని రుణాలు రావడం జరుగుతుందన్నారు. మహిళలు బ్యాంకు లోన్ ద్వారా తీసుకున్న రుణాలను జీవితంలో స్థిరంగా నిలవడానికి ఏదైనా ఆదాయ అభివృద్ధి కార్యక్రమంలో లేదా బిజినెస్ రూపంలో చేసుకోవాలని సూచించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సిసి విజయలక్ష్మి, వార్డ్ సభ్యులు జయమ్మ గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి రాణి, కోశాధికారి శిరీష అన్ని సంఘాల లీడర్లు సభ్యులు పాల్గొన్నారు.

## బస్సు షెల్టర్ నిర్మాణ పనులు ప్రారంభం

స్పందించిన జెడ్పీటీసీ విజయకుమార్

నవతెలంగాణ స్పందన



**నవతెలంగాణ-నిజాంపేట**

గత మూడు రోజుల క్రితం 'నవ తెలంగాణ' దినపత్రికలో 'బస్టాండ్ లేక ప్రయాణికులకు ఇబ్బందులు' అనే శీర్షికతో వచ్చిన వార్తకు జెడ్పీటీసీ పంజా విజయకుమార్ స్పందించారు. బస్సు షెల్టర్ నిర్మాణానికి శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి నిజాంపేట మండల కేంద్రంలో బస్టాండ్ లేక ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి దాతల సహకారంతో తాత్కాలిక బస్సు షెల్టర్‌కు, సమీకృత కూరగాయల మార్కెట్ కోసం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యేకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా బస్టాండ్ మంజూరు చేయలేకపోయారని, కూరగాయల మార్కెట్ కోసం గతంలో ప్రభుత్వం కట్టించాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారులు పాలకులు పట్టించుకోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజువారి కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులు సరైన స్థలం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని కూరగాయలు అమ్ముకుంటేనే వారి పొద్దు గడుస్తుందని లేకుంటే పస్తులు ఉండే ప్రమాదం ఉందన్నారు. తాత్కాలిక బస్సు షెల్టర్ నిర్మాణం పూర్తయిన తర్వాత స్థలం ఇచ్చిన దాత, బస్ షెల్టర్ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన వారితో త్వరలోనే ప్రారంభోత్సవం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చల్మెడ సర్పంచ్ నరసింహారెడ్డి, బీజేపీ నాయకులు మావురం లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, చల్మేటి నరేందర్, ధర్మ నాగరాజు, చల్మడ ఉపసర్పంచ్ రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ శనగపల్లి రాజం , గడీల బాలమని, పంజా విజయ రాజ్, ధరావత్ సురేష్, జాల శ్రీకాంత్, భూమా గౌడ్ బండారి రాములు , మావురం పెంటయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పేదింటి వధువుకు పుస్తె మట్టెలు అందజేత





**నవతెలంగాణ-నర్సాపూర్**

శివంపేట మండల పరిధిలోని లింగోజిగూడ గ్రామానికి చెందిన దొంతి లక్ష్మీ పెంటయ్య దంపతుల కూతురు సునీత వివాహానికి శుక్రవారం పిల్లుట్ల గ్రామానికి చెందిన సేవా రత్న అవార్డు గ్రహీత శివంపేట మండల బీఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగాధర్ తన వంతు సహాయంగా వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ ఉప సర్పంచ్ లక్ష్మయ్య గ్రామస్తులు పిల్లి మారుతి, రమేష్ గౌడ్, పుల్లయ్య బీజేఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-నిజాంపేట :** మండలంలోని కే. వెంకటాపూర్ గ్రామంలో కుక్కుడు భూపతి-బాల్ లక్ష్మిల కూతురు వివాహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి శుక్రవారం పుస్తెమట్టెలు అందజేసి వధూవరులను ఆశీర్వదించినారు. మండల అధ్యక్షుడు బక్కన్న గారి లింగం గౌడ్ , జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, నిజాంపేట టౌన్ అధ్యక్షులు నసీరుద్దీన్, ముత్యాల మధుసూదన్ రెడ్డి, చింతల స్వామి, మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, కుమ్మరి సిద్ధ రాములు, చలిమేటి నరేందర్, భూమా గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-చేగుంట**

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్మికురాలైన నిరుపేద కుటుంబం లలిత-రాజుల కూతురు శ్యామల వివాహానికి ఎంపీపీ మాసుల శ్రీనివాస్ శుక్రవారం పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెలికం బోర్డ్ మెంబర్ సోమా సత్యనారాయణ, ఎస్.నర్సింలు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు నివాస పూరి గుడిసె దగ్ధం



**నవతెలంగాణ-హవేలీ ఘనపూర్**

మండలంలోని శాలిపేట గ్రామానికి చెందిన వల్ల సిద్ధరాములు నివాస పూరి గుడిసె శుక్రవారం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. పూరిగుడిసె దగ్ధం కావడం వల్ల రూ.1.50 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు సిద్దరాములు కన్నీరు మున్నీరయ్యారు. మెదక్ నుంచి అగ్నిమాపక శాఖ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు. సంఘటన స్థలానికి హవేలీ ఘనపూర్ తహశీల్దార్ నవీన్‌కుమార్ చేరుకుని బాధితుడిని పరామర్శించారు. అనంతరం తక్షణ సహాయం కింద నిత్యావసర వస్తువులను అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఆర్ఐ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లు కాలిపోయింది ఆదుకోండి సార్



**నవతెలంగాణ-నిజాంపేట**

నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో నివాసముంటున్న ఉడేపు జ్యోతి కనకరాజు దంపతుల ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయింది. వివరాలోకి వెళ్తే జ్యోతి భర్త కనకరాజు సౌదీ అరేబియాకు వలస వెళ్లాడని, ఆమె కూలీ పని, బీడీలు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటుంది వారికి ఇద్దరు కుమారులున్నారు. అయితే గురువారం రాత్రి 11 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి ఇంట్లో ఉన్న విలువైన సామాగ్రి మంటకు ఆహుతి అయిపోయింది. ఈ ఘటనలో సుమారుగా లక్ష రూపాయల సామాగ్రి దగ్ధమైందని ఆమె బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని బాధితురాలు జ్యోతి వేడుకున్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**నవతెలంగాణ-వెల్దుర్తి**

మండల పరిధిలోని మానేపల్లి గ్రామంలో స్థానిక సర్పంచి వెంకటలక్ష్మి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పీటీసీ రమేష్ గౌడ్, డాక్టర్ శిరీషలతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు కండ్లు మస్కబారినా, రెటీనా దెబ్బతిన్నా, దూరపు చూపు దగ్గర చూపు మందగించినా కంటి పరీక్షల్లో గుర్తించడం జరుగుతుందన్నారు. అలాంటి వారికి ఉచితంగా కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు ఎవరికైనా ఆపరేషన్ అవసరం ఉంటే ప్రభుత్వం ద్వారానే ఉచితంగా చేయించి మందులను కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, ఎంపీడీవో వెంకటలక్ష్మి, కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



## కుటుంబ కలహాలతో ఆత్మహత్య

**నవతెలంగాణ-అక్కన్నపేట**

అక్కన్నపేట మండలం చాపగానితండాకు చెందిన రాజు నాయక్ తండ్రి లక్య(30) కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు ఎస్ఐ తాండ్ర వివేక్ చెప్పిన వివరాల ప్రకారం.. రాజు నాయక్ కు మండలంలోని కేశనాయక్ తండాకు చెందిన భానోతు రాజేశ్వరి అనే మహిళతో కొన్నేళ్ల కింద వివాహం జరిగింది. ఈ ఇద్దరు దంపతులు కరీంనగర్లోని శాంతినగర్ లో కూలి పని చేసుకుంటూ బతుకుతారు. అయితే వీరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండగా, మూడుసార్లు పంచాయితీలు జరిగాయి. అప్పటినుంచి ఇద్దరు వేరువేరుగా ఉంటున్నారు.. అయితే పది రోజుల క్రితం తన భార్య కోర్టు నుండి విడాకుల నోటీసు పంపింది. దీంతో రాజు నాయక్ భార్య లావణ్యని తీసుకురావడానికి కరీంనగర్ కు వెళ్లారు. అప్పటికే తన భార్య ఇంట్లో బావమరిది నవీన్, అత్త విజయ, మామరాజు కలిసి రాజు నాయక్ ను కొట్టి వెళ్లగొట్టారు. దీంతో మనస్థాపం చెందిన రాజు నాయక్ గురువారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ వివేక్ తెలిపారు. దీంతో మృతుడి కనకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఎర్రవల్లిలో చేనేత కార్మికులు విగ్రహం ఆవిష్కరణ



**నవతెలంగాణ- గజ్వేల్**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామంలో చేనేత విగ్రహావిష్కరణ చేసిన తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేనేత కార్మికుల కోసం ఎలాంటి పథకాలు తేలేదు. కార్మికుల కుటుంబాలకు చేనేతబీమా పథకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. అవసరాలకు చేనేత చేయూత పథకం గుండె ధైర్యాన్ని వస్తున్నాయన్నారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం పింఛన్ సైతం ఇస్తున్నది అన్నారు. చేనేతలకు పెద్దపీట వేసిందన్నారు, రైతు బీమా తరహాలో చేనేత కార్మికులకు చేనేత బీమా తీసుకోవడంతో చేనేత కార్మికుల్లో మనోధైర్యం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆకారం బాలమణి రాములు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, పద్మశాలి సంఘం నాయకులు నాగేష్ ,నరేష్, బిఆర్ఎస్ నాయకులు అహ్మద్ తదితరులున్నారు.

## కరాటేలో మెరిసిన జగదేవపూర్ అణిముత్యాలు

**నవతెలంగాణ-జగదేవపూర్**



సిద్దిపేట జిల్లా కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రసాద్ ల్యాబ్ బంజారాహిల్స్, హైద్రాబాద్ లో జరిగిన కరాటే పోటీలకు జగదేవపూర్ మండలం లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కరాటే చిన్నారులు పాల్గొని విజేతలు అయ్యారు. అనంతరం బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు తెలంగాణా రాష్ట్ర కరాటే అసోసియేషన్ చైర్మన్ సినీహీరో సుమన్ చేతుల మీదుగా ఆర్. సౌమ్య ఆర్. బేబీషాలిని, సీఎచ్ . భరత్‌లు అందుకున్నారు. హీరో సుమన్ మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వలన గుండె నిబ్బరం, ఆత్మవిశ్వాసం, ఇమ్యూనిటీ పవర్, బాడీ ఫ్లెక్సిబుల్, వేట్లాస్ క్రమశిక్షణ అలవడుతుంది అన్నారు.అలాగే శారీరకంగాను, మానసికంగాను ఎదగడానికి ఎంతగానో దోహదపడుతుంది అని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఆడపిల్ల తప్పనిసరిగా ఈ కరాటే విద్యను నేర్చుకోవడం వలన వారి స్వీయ రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా చీఫ్ రాచకొండ అంజనేయులు,డిస్ట్రిక్ట్ జోనల్ చీఫ్ రామిని భాగ్యరాజ్, లింగారెడ్డి పల్లి సర్పంచ్ రాజపేట కనకలక్ష్మి చంద్రం, కరాటే చిన్నారులతో పాటు వారి తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

- రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**నవతెలంగాణ-మర్కుక్**

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మండలంలోని కర్కపట్ల గ్రామానికి చెందిన గాజే రాములు గత కొన్ని రోజుల క్రితం ప్రమాద వశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. మృతుడికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నుంచి రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కును బాధిత కుటుంబానికి ప్రమాద బీమా చెక్కును మర్కుక్ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, ఎంపిటీసి ఫోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ క్రిష్ణయాదవ్, సర్పంచ్ గాజే నర్సింలుతో కలసి అందజేశారు. బాధితుల కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు, ప్రభుత్వం ఎప్పుడు ప్రజా క్షేమంగా పనిచేస్తుందని, బీఆర్ఎస్ పార్టీలోని ప్రతి కార్యకర్తకు కుటుంబానికి పార్టీ సీఎం కేసీఆర్ అండగా ఉంటారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల మాదిరిగానే దేశానికి దిక్సూచి మారిందన్నారు. మర్కుక్ మండల బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు, తదితరులున్నారు.

## పిడుగు పాటుకు పాడి గేదె మృత్యువాత

**నవతెలంగాణ-కోహెడ**



మండలంలోని కూరెళ్ళ గ్రామానికి చెందిన జాగిరి శ్రీనివాస్ రైతుకు చెందిన పాడి గేదె గురువారం రాత్రి కురిసిన వర్షాలకు పిడుగు పాటుకు గురై మృత్యువాత పడినట్లు సర్పంచ్ గాజుల రమేష్ తెలిపారు. శుక్రవారం ఉదయం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్ళి చూడగా పాడి గేదె మృత్యువాతకు గురైందని రైతు బోరున విలపించాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని, నష్టపరిహారాన్ని అందించాలని సర్పంచ్ రమేష్ కోరారు. ఆయన వెంట వార్డు సభ్యులు మార్గం తిరుపతి, గ్రామస్తులు పొన్నాల రవీందర్, గ్రామస్తులు ఉన్నారు.

## అంగడికిష్టాపూర్‌లో స్వయం పరిపాలన

**నవతెలంగాణ-మర్కుక్**



మండల పరిధిలోని అంగ డికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిఈవోగా దినేష్, ఎఈవోగా అఖిల్ , హెచ్ఎంగా మైత్రి, ఉపాధ్యాయులుగా షారోన్, వెన్నెల, సంధ్య, కార్తీక్, భరత్, హరిప్రసాద్‌లు విధులు నిర్వహించారు. ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓంకార్ రాధాకృష్ణ, వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి, హారిక, వివిలు కృష్ణ, నవీన, కృష్ణ వేణి, హాసిన, మౌనిక, సరిత, విద్యార్థులు తదితరులున్నారు.

## తెలుగుదేశం పార్టీ పేదలందరిది

**నవతెలంగాణ-దుబ్బాక**



తెలుగుదేశం పార్టీ పేదలందరి పార్టీ అని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఆకుల రాములు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత ఎన్‌టి రామారావు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో చేసిన అభివృద్ధి పనులు, అందించిన సంక్షేమ పథకాలు ప్రతి పేద గడపకు చేరాయన్నారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం అన్న కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు పంచారు. నాయకులు రాగుల శంకర్ గౌడ్, పెంబర్తి భాస్కర్, జీడిపల్లి లింగం,బాబు, శంకర్, సిద్దుల ఎల్లయ్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్ ఫ్లవర్ రైతులు సోమవారం వరకు సరుకు తీసుకురావద్దు

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్
- మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి

**నవతెలంగాణ-సిద్దిపేట**

అకాల వర్షాల కారణంగా, మరో మూడు రోజుల పాటు ఈదురు గాలులు, పిడుగులతో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిందున, సన్ ఫ్లవర్ రైతులు సోమవారం వరకు సరుకు మార్కెట్‌కు తీసుకు రావద్దని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి కోరారు. శనివారం ఆమె మాట్లాడుతూ మంత్రి హరీశ్ రావు రాష్ట్రంలోనే మొట్ట మొదటగా సిద్దిపేట జిల్లాలో సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారని, రైతులు సహకరించి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కురుస్తున్న వర్షాల వల్ల మార్కెట్‌లో ఏ ఒక్క రైతుకు నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం

**నవతెలంగాణ-మర్కుక్**



మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో గల రావిచెట్టు హనుమాన్ ఆలయం వద్ద పాములపర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో1998-99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిర్మల్ రెడ్డి, పూర్వ విద్యార్థులు క్రాంతి, రాజేష్,తదితరులున్నారు.

# గ్రామాల అభివృద్ధే మండల అభివృద్ధి

- ఎంపీపీ శ్రీదేవి, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్
- సర్పంచులు, ఎంపీటీసీలు సమావేశానికి గైహాజర్ కావడం బాధాకరం



**నవతెలంగాణ- సిద్దిపేటరూరల్**

గ్రామాల అభివృద్ధే మండల అభివృద్ధి అని ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ శ్రీహరి గౌడ్ అన్నారు . శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు సాధించిన ప్రగతి నివేదిక వివరాలను వెల్లడించారు. ఎంపీటీసీ ఎల్లం మాట్లాడుతూ విద్యుత్ అధికారులు స్తంభాలు ఇస్తున్నారు కానీ వైర్లు ఇవ్వడం లేదన్నారు. సర్పంచ్ సదాశివరెడ్డి మాట్లాడుతూ బుస్సాపూర్ నుంచి హైదరాబాద్ మార్కెట్ కూరగాయల బస్సు వేయాలని ఇప్పటికీ రెండు మూడుసార్లు సమావేశంలో చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండల సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు రాకపోవడం చాలా బాధాకరమన్నారు. గ్రామంలో ఉండే సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో వేదికగా సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సహకారంతో సంక్షేమ పథకాలతో సిద్దిపేట గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. గ్రామాలలో కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా బ్యాంకు రుణాలు ఆరు సంవత్సరాలు దాటిన మొండి బకాయిలను వన్ టైం సెటిల్మెంట్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యాదగిరి, ఎంపీడీవో సమ్మిరెడ్డి, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- పంచముఖ లింగ సోమేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ
- హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే సతీష్‌కుమార్



**నవతెలంగాణ-కోహెడ**

రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో శ్రీ పంచముఖలింగ సోమేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో దేవాలయాలు వివక్షకు గురవుతున్నారన్నారు. అలాగే కుల సంఘాల బలోపేతానికి కమ్యూనిటీ భవనాలను మంజూరి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారన్నారు. ఇతర పార్టీలు అధికారం కోసం అనవసర వాగ్వాదాలు చేస్తున్నారని ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, సర్పంచ్ ఎడబోయిన సత్తయ్య, ఫ్యాక్స్ చైర్మన్ పెర్యాల దెవేందర్‌రావు, ఆలయ కమిటీ చైర్మన్ సుధగోని యాదగిరి, అర్చకుడు పెందోట ప్రభాకరచారి, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, జిల్లా అటవీ పరిరక్షణ కమిటీ సభ్యులు రహీమ్, మాజీ ఎంపీటీసీ కొక్కుల రమేష్, మాజీ సర్పంచ్ తాటిపాముల శ్రీనివాస్, గ్రామస్తులు ఎండీ ఇక్బాల్, బాల్‌రాజు, తాటిపాముల లింగం, సానాది సింగరయ్య, పాలెం శ్రీనివాస్, గణేష్, శ్యామల, గిరిధర్, సంపత్, బుచ్చిరాజు, సత్యం, వెంకటేష్, కిషన్, శంకరయ్య రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- దాచారం సర్పంచ్ కు ఎంపీటీసీ కొలిపాక రాజు హితవు
- సర్పంచ్ వాఖ్యలను ఖండించిన దాచారం ఎంపీటీసీ రాజు



**నవతెలంగాణ-బెజ్జంకి**

గ్రామంలో ఎండ్లుగా అర్ధాంతరంగా నిలిపోయిన పలు అభివృద్ధి పనులను చిత్తశుద్ధితో త్వరితగతిన పూర్తి చేసి గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దాచారం ఎంపీటీసీ కొలిపాక రాజు శుక్రవారం సర్పంచ్ శ్రీనివాస్‌కు హితవు పలికారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో దాచారం గ్రామంలోని అర్ధాంతరంగా నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులతో పాటు గ్రామ ప్రజలకు కరువైన కనీస సౌకర్యాలను మేరుగుపర్చాలని గురువారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకువెళ్తే కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని సర్పంచ్ చేసిన వాఖ్యలను ఎంపీటీసీ రాజు ఖండించారు. స్వయంగా ఎమ్మెల్యేనే దాచారం సర్పంచ్ పనులు చేయడని సర్వసభ్య సమావేశంలో చెప్పడం గ్రామాభివృద్ధి పనులపై సర్పంచ్ కున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఓట్లేసి ఎంపీటీసీగా ఎన్నుకున్నారని.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం శాయశక్తుల కృషి చేస్తానని ఎంపీటీసీ రాజు తెలిపారు. అనుచిత వ్యాఖ్యలు మానుకుని గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అసంపూర్తిగా నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా సర్పంచ్ శ్రద్ధ వహించాలని రాజు సూచించారు.

## వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**నవతెలంగాణ-అక్కన్నపేట**



ప్రస్తుతం వరి పంటలో కాండం తొలచు పురుగు ఆశిస్తోందని, రైతులు సస్య రక్షణ చర్యలు పాటించి అధిక దిగుబడి సాధించాలని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ అన్నారు. శుక్రవారం అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి గ్రామంలో పలువురు రైతుల వ్యవసాయ పొలాలను పరిశీలించారు. వరి పంటను కాండంతో తొలచు పురుగు ఆశించడంతో దీని రెక్కల పురుగులు మళ్లీ చిరు పొట్ట దశలో గుడ్లు పెట్టి లార్వాలు మొగిలోకి చొచ్చు కెళ్ళి మొవ్వని తినేస్తుందన్నారు. దీనివల్ల గింజ గట్టిపడకుండా రైతుకు దిగుబడి తక్కువగా వస్తుందని తెలియజేశారు. ఈ సమస్య పొలాల్లో ఉన్నట్లయితే వెంటనే కార్తప్ హైడ్రో క్లోరైడ్ పిచికారి చేయాలన్నారు. వరి ఎర్రగా ఉన్నట్లయితే మెర్జెర్ అనే మందుతో కలిపి పిచికారి చేయాలని సూచించారు. అనంతరం రైతు ప్రభాకర్ రెడ్డి ఆయిల్ ఫామ్ పంటను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత , రంజిత్, రైతులు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## 5వ తరగతి ప్రవేశాల దరఖాస్తు గడువు పొడిగింపు

**నవతెలంగాణ-తొగుట**



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల దరఖాస్తు గడువును పొడిగించారని ప్రిన్సిపాల్ మెర్సీ వరుదిని తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ సాంఘిక సంక్షే మ గురుకుల పాఠశాల/కళాశాల (రాంపూర్) తొగు ట నందు 5 వ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 20వ తేది వరకు పొడిగించారని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. తల్లి దండ్రులు వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలకు, పట్టణ వాసులైతే రూ.2 లక్షల లోపు ఆదాయం కలిగి ఉన్నవారి పిల్లలు అర్హులని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉంటుందని అన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల తొగుట ప్రిన్సిపల్ మెర్సీ వరూధిని తెలిపారు.

## ఓబీసీ సెల్ మండల అధ్యక్షునిగా మిద్దె ప్రసాద్ గౌడ్

**నవతెలంగాణ-సిద్దిపేట**



సిద్దిపేట అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షునిగా మిద్దె ప్రసాద్ గౌడ్‌ను నియమించి, నియామక పత్రం అందించినట్లు జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ సూర్య వర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, వారిని కాపాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమం విజయవంతం చేస్తూ , రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో గుర్తింపు ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, పీసీసీ ఓబీసీ సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్, డి సి సి అధ్యక్షులు నర్సారెడ్డి నాయకత్వంలో ప్రతి కార్యకర్త పార్టీ పటిష్టానికి సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒబిసి సెల్ ప్రధాన కార్యదర్శి జంగోని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ సామల సంతోష్, మండల అధ్యక్షులు గరిపల్లి వెంకన్న, బంకా చిరంజీవి యాదవ్, డిసిసి కార్యదర్శి మున్నా, గ్రామ అధ్యక్షుడు సత్తన్న, నాయకులు కుమార్, అర్షద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలపై సమీక్ష

**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**



ఏప్రిల్ నెలలో జరిగే పదవ తరగతి పరీక్షలపై హుస్నాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో డిఇఓ శ్రీనివాసరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల నిర్వహణ ఏర్పాట్లను చేయాలని అధికారులు ఆదేశించారు. డివిజన్ పరిధిలో పరీక్ష రాసే విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యాలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ రామస్వామి, ఏ సి జి ఈ లక్ష్మయ్య, డీసీఈబీ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంఈఓలు దేశి రెడ్డి, నరసింహారెడ్డి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి కృషి

**ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి**

**నవతెలంగాణ-గజ్వేల్**



దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలం శ్రీగిరిపల్లిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా దేవాలయాలు అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి దశలవారీగా జరుగుతుందన్నారు. దీప దూప నైవేద్యం కింద ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా దేవాలయాలు అభివృద్ధికి కృషి చేయలేదన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ చెరుకు చంద్రమోహన్ రెడ్డి, డాక్టర్ శాంతన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రావి చెట్టు వీర హనుమాన్ దేవాలయం దర్శించుకున్న

- రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

**నవతెలంగాణ-మర్కుక్**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలోని వీర హనుమాన్ దేవాలయంలో శుక్రవారం దేవతా మూర్తుల విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీర హనుమాన్ దేవాలయం భక్త బృందం, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉప్పల శ్రీనివాస్ గుప్తకు శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పురాతన దేవాలయం రావిచెట్టు వీర హనుమాన్ దేవాలయంలో నిర్వహిస్తున్న దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ దీప దూప నైవేద్యాలకు ఆర్థిక సహాయం చేస్తూ, దేవాలయాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. వీర హనుమాన్ ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుమల రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నాచారం దేవస్థానం చైర్మన్ హరి పంతులు, డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, మర్కుక్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అర్థం లక్ష్మణ్, శ్యామ్ సుందర్, వెంకటేష్, సిద్ధి బిక్షపతి, దొంతుల సత్యనారాయణ, తోట బిక్షపతి, కిరణ్, సంపత్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## కోటి తలంబ్రాల దీక్షలో ప్రముఖులు

**నవతెలంగాణ- గజ్వేల్**



భద్రాచల దేవస్థాన సీతారాముల కల్యాణానికి మనము వెళ్లలేకున్న భక్తితో మనము ఓలిచి తలంబ్రాలు ఆ రామయ్య పాదాల వద్దకు వెళ్లడం ఆనందంగా ఉందని రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యకులు రామకోటి రామరాజు అన్నారు. శుక్రవారంసామాజిక సమరసత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కప్పుల ప్రసాద్ ఒడ్లను ఓలిచి రామకోటి రామరాజు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి భక్తుణ్ణి స్వాములను చేయడం రామకోటి రామరాజు భక్తికి నిదర్శనమన్నారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు మడత రమేష్ కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని ఒడ్లను రామ రామ అంటూ భక్తితో ఓలిచి రామకోటి రామరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి అద్భుత అవకాశం కల్పించినందుకు రామకోటి రామరాజుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ నరేష్ బాబు దంపతులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవత విగ్రహాల ప్రతిష్ఠ



**నవతెలంగాణ కొండపాక**

కుక్కునూరు పల్లి మండలం లకుడారం గ్రామంలో రెండవ రోజు కొనసాగుతున్న పరమేశ్వర నందీశ్వర సహిత శ్రీ సంతాన నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య సేవలు మౌలిక సదుపాయాల చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో రాష్ట్రం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ గజ్వేల్ మర్కుక్ మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు కరుణాకర్ రెడ్డి. ఏళ్ళు శ్రీనివాస్ రెడ్డి మేరుగోజు కరుణాకర్ కానుగుల చంద్రం కానుగుల కరుణాకర్ కంకణాల మల్లేశం లంబ మైసయ్య ఈగ స్వామి మేరుగోజు రమేష్ బచ్చలి రవీందర్ దేవి నర్సింలు దేవి మైపాల్ కోట తిరుపతి గట్టు చంద్రం కొడిత్యాల సంతోష్ గుప్తా కంకణాల నర్సింలు కొత్త బాలకృష్ణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## దృష్టిలోప నివారణకే కంటి వెలుగు.(యాడ్ న్యూస్)

**నవతెలంగాణ రాయపోల్**



రాష్ట్ర ప్రజల దృష్టిలోపం నివారించడానికే కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ప్రారంభించడం జరిగిందని రాయపోల్ జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో రెండో విడత పల్లె వెలుగు కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మెరుగైన కంటి చూపు ఉండాలనే ఉద్దేశంతో ఉచితంగా గ్రామాలలో శిబిరాలు నిర్వహించి కంటి వెలుగు కార్యక్రమంలో కళ్లద్దాలు, మందులు అందించడం జరుగుతుందని, సమస్య ఎక్కువ ఉన్నవారిని జిల్లా ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. దేశంలోనే ఆరోగ్య సూచీలో తెలంగాణ రాష్ట్ర మూడస్థానంలో ఉందని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన వైద్య సౌకర్యాలను ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కంటి వెలుగు కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాలలో చేపట్టడం జరుగుతుందని, 18 సంవత్సరాలు పైబడి వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, గ్రామ సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్, సూపర్వైజర్ మల్లేశ్వరి ఏఎన్ఎం రేణుక, ఎఫ్ఎ స్వామి, సిపి శోభ, ఏఎంసి డైరెక్టర్లు లింగం, జగపతిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రవి, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజు జన్మదిన వేడుకలు



**నవతెలంగాణ -గజ్వేల్**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 19 వ వార్డు కౌన్సిలర్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుంటుక రాజు జన్మదిన వేడుకలను శుక్రవారం సీఎం మిని క్యాంప్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. గజ్వేల్ మున్సిపల్ పాలకవర్గంలో అసంతృప్తిగా ఉన్న 14 మంది కౌన్సిల్ సభ్యులు ఈ జన్మదినం వేడుకల్లో పాల్గొన్నారు. జన్మదిన సందర్భంగా శాలువాతో సన్మానించి కేకు కట్ చేసి వేడుకల్లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుంటక రాజు మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధిని మేము 14 మంది ఐక్యంతో ముందుకు వెళ్లి అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. తోటి కౌన్సిలర్ల తోడిపాటు సాయాన్ని ఎప్పటికప్పుడు తీసుకొని మున్సిపల్ అభివృద్ధిని చేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు రజిత గౌడ్, లక్ష్మి కిషన్ రెడ్డి, షహీనా సమీర్, అల్వాల బాలేష్, చందన రవి, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, రహీం, అర్చన శివకుమార్, మరికంటి వరలక్ష్మి కనకయ్య, శ్యామల మల్లేశం యాదవ్, మామిడి విద్యా రాణి శ్రీధర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం పట్ల సంబరాలు



**నవతెలంగాణ-నంగునూరు**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవిఎన్ రెడ్డి ఘనవిజయం సాధించిన సందర్భంగా నంగునూరు మండల కేంద్రంలో శుక్రవారం విజయోత్సవ సంబరాలను తపస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరకాయల తిరుపతి మాట్లాడుతూ ఏవిఎన్ రెడ్డి గెలుపు చారిత్రాత్మకమని ఇంతటి ఘన విజయాన్ని చేకూర్చిన ఉపాధ్యాయ మిత్రులందరికీ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి వంగ నర్సిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పట్ల తపస్ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని నమ్మి తాము బలపరిచిన అభ్యర్థి ఏవీఎన్ రెడ్డిని గెలిపించిన ఉపాధ్యాయ మిత్రులందరికీ మరొకసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నంగునూరు మండల శాఖ అధ్యక్షులు పయ్యావుల జయపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ముంద్రాతి రాములు , గడీల శ్రీకాంత్, రాగుల వీరారెడ్డి ,వెంకటేశం, సతీష్, బొజ్జ చంద్రకాంత్, మురళి, సుజాత ,బాల భాస్కర్, కాలశిరవి, సురేందర్ రెడ్డి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సహాయం



**నవతెలంగాణ-సిద్దిపేట**

ఉప్పల రజిని-మధుల కుమారుడు నిక్షిత్ జన్మదిన సందర్భంగా వారి సహకారంతో గౌతమి వివాహానికి క్వింటాల్ బియ్యం, చీకోటి సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు చీకోటి కృష్ణమూర్తి-వసుంధర సహకారంతో నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించామని వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవపల్లి హరికిరణ్ , కార్యదర్శి చకిలం రవి, కొమరవెల్లి కల్పన, ట్రెజరర్ తిమిశెట్టి విజయలక్ష్మి, పి ఆర్ ఓ అయిత శంకర్, మంకాల సంతోష్, మాఃకాళ సుప్రియ, గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం, తిమ్మిశెట్టి వీరేశం, కొమరవెల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగుతో పేదల కళ్లల్లో కాంతులు



**నవతెలంగాణ-దుబ్బాక**

కంటి వెలుగుతో పేదల కళ్లల్లో కాంతులు వి రా జి ల్లు తుం న్నా య ని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 12వ వార్డు కురుమ సంఘంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వనిత భూమిరెడ్డి, వార్డు కౌన్సిలర్ బట్టు యాదమ్మ ఎల్లం, కమిషనర్ పాతురి గణేష్ రెడ్డితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. వార్డు ప్రజలు తమ కళ్లను పరీక్షించుకుని ఉచితంగా మందులు, కంటి అద్దాలు పొందాలని సూచించారు. కౌన్సిలర్లు బత్తుల స్వామి, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, కో ఆప్షన్ మెంబర్ ఆస స్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, బీఆర్ఎస్ దుబ్బాక పట్టణాధ్యక్షుడు వంశీ కృష్ణ గౌడ్, తిమ్మాపూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా.భార్గవి, బీఆర్ఎస్ నాయకులు బండి రాజు, పల్లె రామస్వామి గౌడ్, దేవుని చంద్రయ్య, కంటి వెలుగు క్యాంపు సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

## 19న వెన్నెల సాహితీ సంగమం ఉగాది కవి సమ్మేళనం



**నవతెలంగాణ-సిద్దిపేట**

19న ఉదయం 11 గంటలకు సిద్దిపేట శివానుభవ మండపంలో ఉగాది కవి సమ్మేళనం వెన్నెల సాహితీ సంగమం ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందనీ అధ్యక్షులు వంగర నరసింహారెడ్డి తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఉగాది కవి సమ్మేళనం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్గొన్న కవులకు" సామల సదాశివ ఉగాది పురస్కారంతో సత్కరించనున్నామని, ముఖ్య అతిధిగా ప్రముఖకవి, రచయిత, విమర్శకులు, అనువాదకులు, ఎలనాగ హజరతారనీ తెలిపారు. అతిథులుగా సాప్పదండి విద్యాసాగర్, జె. రాంచందర్ రావు, అశోకరాజు, కొండి మల్లారెడ్డి పాల్గొంటారన్నారు. కవులు, సాహితీ ప్రియులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెర్కపల్లి యాదగిరి, అశోక్ రాజు, కొండి మల్లారెడ్డి, మోరమోహన్, స్రవంతి మహిపాల్ పాల్గొన్నారు.

## పుస్తె మట్టెలు అందించిన ఎంపీపీ



**నవతెలంగాణ-మద్దూరు**

దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామానికి చెందిన చెందిన వడ్లురి రాజు కుమార్తె వివాహానికి మద్దూ రు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటిగల్ గ్రామ సర్పంచ్ దోమ బాలమణి బాలకృష్ణ, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఆకుల యాదగిరి, ఎంపీటీసీలు గుజ్జుక సమ్మయ్య నందనబోయిన నర్సింహులు, బీఆర్ఎస్ యూత్ మండల అధయక్షుడు బడుగు సాయిలు ఎర్ర సాయికుమార్ లింగము గ్రామ అధ్యక్షుడు శ్రీరాముల సత్తయ్య వలబోజు నారాయణ సిరిగిరి ఉప్పలయ్య బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పూరి ఆకాష్‌ను కలిసిన గుండు రవితేజ



**నవతెలంగాణ-సిద్దిపేట**

హైదరాబాదులో శుకక్రవారం సినీ హీరో పూరి ఆకాష్‌ని కలిసినట్లు సిద్దిపేటకు చెందిన సినీ నటుడు గుండు రవితేజ తెలిపారు. సిద్దిపేట షూటింగులకు అనుకూలంగా ఉందని వివరించినట్లు తెలిపారు.

# 68 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల ప్రొసీడింగ్ అందజేత



**నవతెలంగాణ-వెల్దుర్తి** : మాసాయిపేట మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక సర్పంచి మధుసూదన్ రెడ్డితో కలిసి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, తహశీల్దార్ మాలతి కెనరా బ్యాంకు మేనేజర్ విటల్ రెడ్డి, ఏపీఎం శంకరయ్యలు 68 మహిళా సంఘాలకు రూ 16,46 118. ల వడ్డీ రుణాల ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం మహిళలు బావుంటేనే కుటుంబం బాగుంటుందనే సదుద్దేశంతో బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలకు వడ్డీ లేని రుణాలు అందించి అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందిస్తుందన్నారు ఈ వడ్డీ లేని రుణాలను తీసుకొని కుటుంబాన్ని అభివృద్ధి చెందించుకోవాలని సూచించారు ఈ రుణాలతో చిన్న చిన్న కిరాణం షాప్స్ డైరీ మిల్క్ సెంటర్ కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు ఈ కార్యక్రమంలో సీసీలు రజిత, సంతోష్, కవిత, రత్నాలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బొలోరో వ్యాన్ ఢీకొట్టి ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి



**నవతెలంగాణ- చేగుంట**

చేగుంట బైపాస్ వద్ద బొలెరో వ్యాన్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతి చెంది మరొకరికి గాయాలైన సంఘటన చేగుంట మండలం 44వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. చేగుంట మండల కేంద్రంలో వ్యాపార నిమిత్తం నేపాల్ దేశానికి చెందిన మిలన్ అనే వ్యక్తి గత 20 సంవత్సరాలుగా చేగుంట, తూప్రాన్ మండలాల్లో ఫాస్ట్ ఫుడ్ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతను చేగుంట బైపాస్ నుంచి తూప్రాన్ వైపు బైక్‌పై వెళుతుండగా నిజామాబాద్ నుంచి వస్తున్న బొలెరో వాహన డ్రైవర్ అజాగ్రత్త వల్ల బైకు వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మిలన్ (45) అక్కడికక్కడే మృతి చెందగా, తమన్ (35)అనే వ్యక్తి కి తీవ్ర గాయాలు కావడంతో అతన్ని హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న చేగుంట పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని ప్రమాద స్థలం వద్ద పంచనామ నిర్వహించి, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిలన్ మృతితో అతని భార్య మంజుల కన్నీరు మున్నీరయ్యింది. కుటుంబ సభ్యులు అతని వద్ద పనిచేస్తున్న కార్మికులు రోదనలు మిన్నంటాయి, మృతుడు మిలన్‌ను నమ్ముకొని జీవిస్తున్న 40 మంది నేపాలిలకు చెందిన కార్మికులు విషాదంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మిలన్‌కు కుమారుడు నందు, కూతురు సీతల్‌లు ఉన్నారు.

## బియ్యం సప్లైలో వేగవంతం పెంచాలి

- అదనపు కలెక్టర్ రమేష్



**నవతెలంగాణ-మెదక్ రూరల్**

బియ్యం సప్లైలో వేగవంతం పెంచాలని అదనపు కలెక్టర్ రమేష్ తెలిపారు. బియ్యం సప్లై వేగవంతం పెంచాలని పౌర సరఫరాల శాఖ అధికారులతో బఫర్ గోదాం ఇంచార్జీలు, క్వాలిటీ కంట్రోల్ అధికారులు, హమాలీ కాంట్రాక్టర్లతో సీఎంఆర్ బియ్యం డెలివరీ, గోదాంల వద్ద హమాలీ సమస్యలు, గోదాంలో ఖాళీ స్థలం, డెలివరీ చేయాల్సిన బియ్యం వేగవంతంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గోదాం ల వద్ద ఎక్కువ లారీలు పెండింగ్ లో ఉండకుండా చూసుకోవాలి అని లారీలు రాగానే అన్లోడ్ చేసేవిధంగా హమాలీ కాంట్రాక్టర్, గోదాం ఇంచార్జీలు మరియు పౌర సరఫరాల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశాలు ఇచ్చారు. పౌర సరఫరాల శాఖ క్వాలిటీ అధికారులు నాణ్యత కలిగిన బియ్యం పాస్ చేయడంలో వేగవంతం చేయాలని సూచించారు. బియ్యం డెలివరీ పెండింగ్ ఎక్కువగా ఉన్నందున త్వరితగతిన బియ్యం డెలివరీ చేసి ఖరీఫ్ మరియు రభి 2021-22 పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రిజెక్ట్ అయిన బియ్యాన్ని వెంటనే గోదాం నుండి రైస్ మిల్లర్ తిరిగి తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని, వెంటనే తీసుకెళ్లే విధంగా మిల్లర్లకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. అధికారులు యుద్ద ప్రాతిపాదికన మిల్లర్లు బియ్యం డెలివరీ పూర్తి చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని, ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ఈ సమీక్షలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీనివాస్, బఫర్ గోదాం ఇంచార్జీలు, క్వాలిటీ కంట్రోల్ అసిస్టెంట్లు, హమాలీ కాంట్రాక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లన్న జాతర



**నవతెలంగాణ-సదాశివపేట**

సదాశివపేట మండలం నందికంది గ్రామంలో మల్లన్న జాతర నిర్వస్తున్నారు. మల్లికార్జున స్వామి కల్యాణోత్సవానికి రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ కుమారుడు చింత సాయినాథ్ హాజరయ్యారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, బొబ్బిలిగ్రామ సర్పంచ్ నల్లుల కుమార్, రేజింతల్ సర్పంచ్ రమేష్, ముబారకపూరీర్ సర్పంచ్ దశరథ్, ఆలయ కమిటీ సభ్యులు సంగన్న,శ్రీనివాస్, నారాయణ, పాపయ్య,రాములు, స్థానిక నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, వరకల రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు రాము, తదితర నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పశు వైద్య అధికారులపై ఆగ్రహం

**నవతెలంగాణ-మునిపల్లి**

పశువైద్యాధికారులు సమయపాలన పాటించడం లేదని మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మునిపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కంకోలు సర్పంచ్ విశ్వనాథం మాట్లాడుతూ కంకోల్ లో పశువుల ఆసుపత్రి లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే మండల పశువైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ కంకోలులో పశు వైద్య కేంద్రం నిమిత్తము 18 లక్షల రూపాయల ప్రతిపాదన పంపామని వివరిస్తుండగా మండలంలో పశు వైద్యాధికారులు సమయపాలన పాటించడం లేదని దీనివల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ సభ దృష్టికి తీసుకువచ్చారు. మునిపల్లి గ్రామ సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ విద్యుత్ సంబంధమైన సమస్యలను లైన్మెన్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కరించడం లేదని ఏఈ ప్రశాంత్ దృష్టికి తీసుకువచ్చారు. ఇదివరకే వేలాడుతున్న విద్యుత్ తీగల వల్ల ఒకరు మరణించారని మరోసారి అలాంటి సమస్య ఉత్పన్నం కాకుండా వేలాడుతున్న కరెంటు తీగల సమస్యలను తొలగించాలని రమేష్ కోరారు. మండలంలోని కలపల్లి బేలూరు మక్తకాసారం గార్లపల్లి గ్రామ మారుమూల గ్రామాలకు సెలవు రోజుల్లో బస్సులు రావడంలేదని కేవలం కాలేజీలు స్కూలు పనిచేసిన రోజుల్లో మాత్రమే వస్తున్నాయని దీనివల్ల ప్రజలకు చాలా ఇబ్బందు లు కలుగుతున్నదని ఆయా గ్రామాల సర్పంచు లు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఇట్టి విషయం మీ ఆర్టీసీ అధికారి వివరణ ఇస్తూ గ్రామాలకు బస్సులు రావాలంటే బస్సులో కనీసం 30 మంది ప్రయాణికులు ఉండాలని, మిగతా రోజుల్లో ప్రయాణికు ఉండడం లేదని అందుకే స్కూళ్లు కాలేజీలు పనిచేసిన రోజుల్లో మాత్రమే బస్సు సేవలు కొన సాగిస్తున్నామని చెప్పుకొచ్చారు. మిషన్ భగీరథ సమస్యలను పరిష్కరించాలని పలువురు సర్పంచులు సభ దృష్టికి తీసుకొచ్చారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి అంజనీ దేవి, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహ కల్యాణంలో పాల్గొన్న చైర్మన్



**నవ తెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి వివాహ వార్షికోత్సవ కార్యక్రమంలో వైద్య సేవలు, మౌళిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రమోహన్ రెడ్డి ఆహ్వానం పలికి స్వామి వారి తీర్థప్రసాదాలు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెండే మధు, మర్కుక్ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీ ఆంజనేయులు, సీనియర్ నాయకులు దర్మారెడ్డితదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ముగ్గురు గైర్హాజరు

**నవతెలంగాణ-నంగునూరు**

నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడవ రోజు జరిగిన ఇంటర్ పరీక్షలకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కిషన్ తెలిపారు. ప్రథమ సంవత్సర విద్యార్థులు 143 మందికిగాను 140 మంది హాజరైనట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షకు గంట ముందే సెంటర్‌కు చేరుకోవాలన్నారు. హాల్ టికెట్ లేని విద్యార్థులను పరీక్షా కేంద్రానికి అనుమతించమన్నారు.

## పేపర్ లీకేజీపై సీబీఐతో విచారణ జరిపించాలి

**నవతెలంగాణ-నంగునూరు**

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారం పట్ల సీబీఐతో విచారణ జరిపించాలని వైఎస్సార్ టీపీ మండల కన్వీనర్ యం.డీ.ఇమ్రాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరసన కార్యక్రమానికి వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిలను హౌజ్ అరెస్ట్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకోవడం సబబు కాదన్నారు. ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం లీకు వీరులపై కఠిన చర్యలు తీసుకుని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

## పుస్తె మట్టెల అందజేత

- తీగుల్ నర్సాపూర్ సర్పంచ్ రజితరమేష్



**నవతెలంగాణ-జగదేవపూర్**

జగదేవపూర్ మండల పరిదిలోని తిగుల్ నర్సాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ రాజితరమేష్ గ్రామానికి చెందిన వడ్ల లావణ్య లక్ష్మయ్యల కూతురు కల్పన వివాహానికి శుక్రవారం హాజరై తన సొంత ఖర్చులతో పుస్తె మట్టెలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడకూతురు వివాహానికి సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో జరిగే ప్రతి ఆడబిడ్డ వివాహనికి పుస్తెమట్టెలు అందించడం తన కోరికన్నారు. సంపాదనలో ఎంతో కొంత సహాయం చేయడం ప్రతి వ్యక్తి అలవాటు చేసుకోవాలన్నారు. బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు స్వామి, ఉపసర్పంచ్ సురేందర్ వార్డ్ సభ్యులు స్థానిక నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.